



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 20 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-





## ఇది ముమ్మాటికీ ప్రభుత్వ తప్పిదమే

- గిరిజన విద్యార్థినుల మరణాలపై మండిపడ్డ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్
- గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది
- మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని
- విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు స్కూల్లో తాగునీటి సమస్య ఉందని చెబుతున్నారు
- వైద్యులు సైతం నీరు కలుషితం వల్లే జాండిస్ వచ్చిందని చెబుతున్నారు.

వివరాలు 2లో..

# భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు

- మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్
- రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించండి
- రాష్ట్రంలో రైతు బజార్ల ఆధునీకరణ
- రైతుకు ధర దక్కాలి.. వినియోగదారునికి ధర తగ్గాలి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రైతులకు లాభం రావాలి.. వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. - మిగతా2లో



## డేటా సెంటర్లలో ప్రపంచంలోనే ఏపీ టాప్

- విశాఖలో మూడున్నర గిగావాట్ల డేటా సెంటర్లు
- ఏర్పాటు చేయనున్న టీసీఎస్, రైడెన్ ఇన్ఫో, సిఫీ
- ఐదేళ్లలో లక్షన్నర మందికి ఉద్యోగావకాశాలు
- ముఖ్యమంత్రిని కలిసిన టీసీఎస్ ప్రతినిధులు
- 14న ఢిల్లీలో రైడెన్ ఇన్ఫో సంస్థ ప్రకటన

హాజరు కానున్న అశ్వినీ వైష్ణవ్, చంద్రబాబు, లోకేశ్

2



## ఉన్నత విద్యలోనూ ఏఐ

- అనుమతిస్తున్న 60% విద్యాసంస్థలు
- బోధనాంశాల అభివృద్ధికి వినియోగం
- దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక
- ఈవై-పార్థనాన్-ఫిక్కీ నివేదికలో వెల్లడి

5

## మత్స్యకారుల సమస్యకు 100 రోజుల్లో పరిష్కారం

- సముద్ర కాలుష్యంపై పూర్తి స్థాయిలో ఆడిట్ చేయిస్తాం
- గత ప్రభుత్వంలా పరిశ్రమలను భయపెట్టం.. లోపాలు సరిదిద్దుకోమంటాం
- తానే మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే ఎలా ఆలోచిస్తానో ఆ విధంగా సమస్య తీవ్రతను అర్థం చేసుకుంటా
- ఉప్పాడ బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఔషధ పరిశ్రమల వ్యర్థాల వల్ల చేపల వేటలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యకు వంద రోజుల్లో పరిష్కారం చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలా పారిశ్రామికవేత్తలను బెదిరించి, పరిశ్రమలను తరిమేయబోమని.. లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఇస్తామని స్పష్టం చేశారు. సముద్ర కాలుష్యం జరుగుతోందన్న ప్రాంతానికి పడవలో వెళ్లి, పరిశీలించి మత్స్యకారుల సమస్య తెలుసుకుంటానన్నారు. తానే మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే ఎలా ఆలోచిస్తానో ఆ విధంగా సమస్య తీవ్రతను అర్థం చేసుకుంటానని చెప్పారు. కాకినాడ జిల్లా ఉప్పాడ కూడలిలో గురువారం జరిగిన మత్స్యకార బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. - మిగతా2లో



## కొలిక్కొచ్చిన ఎన్డీయే కూటమి సీట్ల పంపకం

- అక్టోబర్ 13న ఎన్డీయే పార్టీలు అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం
- బీజేపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను విడుదల
- చిరాగ్ పాస్వాన్, జితన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహాతో చర్చలు జరిపే బాధ్యతను కూడా జేడీయూ తీసుకుంది
- అక్టోబర్ 12న పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా సమావేశం కానుంది.

5



## డిజిటల్ ఐడీ దిశగా యూకే

- మన ఆధార్‌పై కీర్ స్టార్మర్ మనసు
- ఇన్ఫోసిస్‌తో వాణిజ్య ఒప్పందం కోసం ఈ భేటీ జరగలేదని స్పష్టం
- ఆధార్ వ్యవస్థ పనితీరు, ఇతర వివరాల గురించి తెలుసుకునేందుకు నీలేకనితో సమావేశమయ్యారు.
- అక్రమ వలసదారులను అరికట్టేందుకు యూకేలో డిజిటల్ ఐడీలను ప్రవేశపెట్టనున్నట్లు గత నెల స్టార్మర్ వెల్లడి

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ తప్పిదమే

విశాఖపట్నం

కురుపాం గిరిజన గురుకుల పాఠశాలలో జాండిస్ తో ఇద్దరు బాలికలు మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపడ్డారు. విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో జాండిస్ తో చికిత్స పొందుతున్న విద్యార్థినులు పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత తాగునీరు లేకపోవడం వల్లే ఒకే స్కూల్లో 170 మంది కలుషిత నీరు తాగడం వల్ల జాండిస్ బారిన పడితే అవగాహన లేని మంత్రులు వాటర్ కంటామినేషన్ కాదని అబద్దాలు చెప్పడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు వైయస్సార్సీపీ తరపున వారికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.
ఇంకా వైఎస్ జగన్ ఏమన్నారంటే...
కేజీహెచ్ లో జాండిస్ తో 65 మంది విద్యార్థినులు చికిత్స పొందుతున్నారు. వీళ్లంతా కురుపాం లోని ఒకే స్కూల్ నుంచి కేజీహెచ్ కు వచ్చారు. కురుపాం నుంచి 200 కిలోమీటర్ల దూరంలో నుంచి విశాఖ కేజీహెచ్ కు వచ్చారంటే విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి ఎంత విషమంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందరూ 5, 6 తరగతులు చదువుతున్న చిన్న పిల్లలు జాండిస్ తో బాధపడుతున్నారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు స్కూల్లో తాగునీటి సమస్య ఉందని చెబుతున్నారు. వైద్యులు సైతం నీరు కలుషితం వల్లే జాండిస్ వచ్చిందని చెబుతున్నారు.
స్కూల్లో ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదు కాబట్టే నీరు కలుషితం అయింది. అది కూడా మలమూత్రాలతో నీరు కలుషితం కావడం వల్లే.. పిల్లలకు కామెర్లు సోకాయి. మొత్తం 170 మందికి ఒకే స్కూల్ పిల్లలకు కామెర్లు వస్తే.. ప్రభుత్వం, మంత్రులు దాన్ని కవర్ చేయడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప... పరిష్కారం వెదకడం లేదు. ప్రభుత్వ వసతి గృహంలో కలుషిత నీటి వలన 170 మందికి కామెర్లు వస్తే.. వీరిలో 65 మంది ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు విద్యార్థినులు చనిపోయారు.
కామెర్లతో చనిపోయిన ఇద్దరు విద్యార్థినుల కుటుంబాలకు కనీసం రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలి. అంతే కాకుండా కామెర్లు సోకిన మిగిలిన పిల్లల బాధ్యత ప్రభుత్వమే తీసుకుని ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున ఇవ్వాలి. అదే విధంగా స్కూల్లో ఆర్వో ప్లాంటును తక్షణమే రిపేరు చేయించాలి. బాత్రూమ్ లు, శానిటేషన్ పనులు పూర్తి చేయాలి. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పిదమే.



తక్షణమే ప్రభుత్వం కురుపాం స్కూల్లో సమస్యలన్నింటినీ పరిష్కరించి ప్రభుత్వం తమ తప్పిదాలకు ప్రాయశ్చితం చేసుకోకపోతే దేవుడు కూడా వీళ్లని క్షమించడు. గిరిజన పిల్లల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. జాండిస్ బారిన పడిన పిల్లలకు కచ్చితంగా పరిహారం ఇప్పించే కార్యక్రమంలో భాగంగా అవసరమైతే వైయస్సార్సీపీ కోర్టును కూడా ఆశ్రయిస్తుంది. ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటే... కేజీహెచ్ కు వచ్చిన హోమ్ మంత్రి నీరు కలుషితం కాలేదని మాట్లాడుతున్నారు అంటే.. అసలు జాండిస్ ఎలా వస్తుందన్న అవగాహన కూడా ఆమెకు లేదు. జాండీస్ వాటర్ కంటామినేషన్ వల్లే జాండీస్ వస్తుంది. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఒకే స్కూల్ నుంచి 170 మంది వచ్చారు. 65 మంది ఇదే ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. మరి అది వాటర్ కంటామినేషన్ వల్ల కాకుండా ఎలా జరిగింది..? నోరు తెరిస్తే అబద్ధాలు ఆడడం. తప్పు జరిగింది.. ఒప్పుకోమని చెప్పండి. ఒప్పుకొని దానికి ప్రాయశ్చితం ఏమేమి చేయాలని చేయమని చెప్పండి. ఇద్దరు పిల్లలు చనిపోయారు. ఆ తల్లులకు తోడుగా ఉండే కార్యక్రమం చేయాలి. రూ.25 లక్షల చొప్పున ఇచ్చే కార్యక్రమం చేయాలి. స్కూళ్లలో, హాస్టళ్లలో మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించండి. బాత్రూమ్‌లు రిపేరు చేయించాలి. శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయాలి. వసతుల మీద ధ్యాస పెట్టండి. పిల్లలు బతికే పరిస్థితి, చదివే పరిస్థితి కల్పించండి.పార్వతీపురంలో మెడికల్ కాలేజీ, ఆసుపత్రి నిర్మాణం నిలిపివేయకుండా పూర్తి చేసి ఉంటే ఇవాళ వీరందరినీ ఆ ఆసుపత్రి కాపాడి ఉండేది. 200 కిలోమీటర్లు దూరం ప్రయాణించి ఇంత దూరం రావాల్సిన అవసరం కూడా ఉండేది కాదు. ఈ ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతూ.. నీళ్ల కంటామినేషన్ లేదని అబద్దాలు చెబుతూ దుష్ప్రచారం చేయడానికి కొద్దిగానైనా సిగ్గుండాలి. జాండిస్ తో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు చిన్నారుల కటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తలో రూ.5 లక్షలు పరిహారం చెల్లిస్తాం. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగిలిన విద్యార్థినులకు కూడా పార్టీ తరపున అండగా ఉంటాం. మరోవైపు న్యాయపరంగా కూడా వీరికి అండగా ఉండే కార్యక్రమం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మత్స్యకారుల సమస్యకు 100 రోజుల్లో పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

మీకు న్యాయం చేయలేకపోతే రాజకీయాలు వదిలేస్తా
'అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణా కావాల్సిందే. దీనిపై రాజీపడే ప్రసక్తే లేదు. ఈ విషయంలో మిమ్మల్ని వంచించాలని ప్రయత్నించడం లేదు. మీకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతా. మీరు గుండెల్లో పెట్టుకున్న అభిమానం కంటే ఈ పదవులు ఎక్కువ కాదు. సమస్యను సామరస్యపూర్వకంగా ఎలా పరిష్కరించాలన్నదే నా తపన. తీర ప్రాంతంలో సెజ్‌లు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే వచ్చాయి. నక్కపల్లి సెజ్, దివీస్, అరబిందో, డెక్కన్ ఫార్మాతో పాటు పెద్దాపురంలోని పరిశ్రమల నుంచి ఎంత కాలుష్యం జరుగుతోందో పూర్తిస్థాయిలో ఆడిట్ చేయించాలంటే మూడు నెలలు పడుతుంది. మత్స్యసంపదకు నష్టం జరగకుండా, వేటకు ఇబ్బంది లేకుండా పక్కా రోడ్ మ్యాప్ తయారుచేయడానికి వంద రోజులు పడుతుంది. దీనిపై క్యాబినెట్‌లోనూ మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చేస్తా. నేను నాలుగు గోడల మధ్య కూర్చొని అడగడం లేదు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

**ఉప్పాడ రక్షణ గోడ నిర్మించి తీరతా**

'ఉప్పాడ తీరం కోత నివారణకు రక్షణ గోడ నిర్మిస్తానన్న హామీని నెరవేర్చి తీరుతా. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏటా 20 నుంచి 25 మీటర్ల కోతకు గురవుతున్న ప్రాంతం ఉప్పాడేనని ఇక్కడ సాధకబాధకాలు కేంద్రానికి చెప్పి రూ.323 కోట్లు మంజూరు చేసేలా ఒప్పిస్తున్నా. ఈ నెల 14న దీనిపై కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శితో సమావేశం ఉంది. త్వరలోనే ఈ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, ఉపాధిహామీ పథకంలో భాగంగా ఉప్పాడ నుంచి కోనపాపపేట వరకు రూ.5.65 కోట్లతో తీర ప్రాంత రక్షణ చర్యలు ఇప్పటికే చేపట్టాం. మీరు ధర్నాలు చేసినా వస్తా. మీరు తిట్లు తిట్టినా పడతా. ఎందుకంటే మీరు నా



కుటుంబసభ్యుల్లాంటి వారు' అని అన్నారు.

**రూ.90 లక్షల ఆర్థిక సాయం అందించాం**

'చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయిన 18 మంది మత్స్యకార కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పరిహారం వారి ఖాతాల్లో జమ చేశాం. మత్స్యకారుల కష్టాల్లో ఎప్పుడూ తోడుంటా. ఓఎన్‌జీసీ వాళ్లు కొంత పరిహారం ఇస్తున్నారని చెబుతున్నారు. కాలుష్యంతో ప్రభావితమవుతున్నవారికి పరిహారం నెలవారీ ఇవ్వగలరా? ఒకేసారి ఇస్తారా అని పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడాల్సి ఉంది. ఇందుకోసమే సమయం కోరుతున్నా. అభివృద్ధి కోరుకున్నచోట కాలుష్యం కూడా పెరుగుతుంది. రాష్ట్రంలో ఆక్వా కల్చర్ 18 లక్షల మందికి ఉపాధి చూపడంతోపాటు ఏటా రూ.1.30 లక్షల కోట్ల ఆదాయం తెస్తోంది. కాలుష్యం కూడా అదే తీరులో ఉంది. కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో పిఠాపురం మోడల్ రాష్ట్రం అంతా అమలు చేయాలి' అని ఉపముఖ్యమంత్రి అన్నారు.

**మత్స్యకార సంఘాలతో మాటామంతి**

మత్స్యకార సంఘాల నాయకులు, అధికారులు, నేతలతో పవన్ కల్యాణ్ కాకినాడ కలెక్టరేట్‌లో మాటామంతి నిర్వహించారు. కాలుష్యం వల్ల జీవనోపాధి దెబ్బతింటోందని పలువురు మత్స్యకారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అమీనాబాద్ హార్బర్ డిజైన్ లోపంతో పడవలు, వలలు పాడైపోతున్నాయని వాపోయారు. సమావేశంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కొండబాబు, బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్సీలు హరిబాబు, కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌వీఎస్ వర్మ, పెండెం దొరబాబు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొన్నారు.

**హార్బర్ నిర్మాణ లోపం సరిచేస్తాం**

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అమీనాబాద్‌లో నిర్మిస్తున్న హార్బర్ డిజైన్‌లో లోపం కారణంగా బోటు ప్రమాదాలు జరుగుతున్నాయని మత్స్యకారులు తన దృష్టికి తీసుకొచ్చారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన హెలికాప్టర్ నుంచి హార్బర్ పనులను విహంగ వీక్షణం చేశారు. డిజైన్‌లో మార్పులు చేయాల్సి ఉందని, దీనిపై మద్రాస్ ఐఐటీ వారితో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. నిపుణులతో కమిటీ వేసి, పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు.

## భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు

-మొదటిపేజీ తరువాయి

రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి" అని సీఎం ఆదేశించారు. "రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి" అని సీఎం అన్నారు. "రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. యూరియా ఎవరు తీసుకున్నారనే విషయాన్ని పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. యూరియాను డైవర్ట్ చేసిన ఉదంతాలు ఇటీవల కాలంలో చూశాం. ఆధార్ ఆథంటికేషన్ చేసి ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి" అని చంద్రబాబు చెప్పారు. "హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెచ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధన-ధాన్య కృషి యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ది చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం... ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ -సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ-ఓరియంటేషన్ జరగాలి" అని ముఖ్యమంత్రి సూచించారు "ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు చేసుకోవాలి. టేబుల్ వెరైటీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉండదు. స్థానిక అవసరాలు, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఎంతమేర పంపించాలన్న దానిపై ముందస్తు ప్రణాళికలు ఉండాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లుతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. వ్యవసాయ రంగంలో అనుబంధ ఉత్పత్తులుగా వచ్చే పుట్టగొడుగుల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. సర్క్యులర్ ఎకానమీలోకి పుట్ట గొడుగుల సాగును తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ఆవు పేడను దుబాయ్ దేశంలో ఖర్జూరపంటకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

## డేటా సెంటర్లలో ప్రపంచంలోనే ఏపీ టాప్

అమరావతి

అంతర్జాతీయంగా డేటా సెంటర్ల సామర్థ్యంలో ఏపీ టాప్‌గా నిలవనుంది. ప్రస్తుతం వర్జీనియాలోని 1.3 గిగావాట్ సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్ మాత్రమే టాప్-1లో ఉంది. కానీ.. ఇప్పుడు విశాఖలో టీసీఎస్ రెండు గిగావాట్లు.. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫో ఒక గిగావాట్.. సిఫీ 450 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాయి. దీంతో విశాఖలో ఏకంగా మూడున్నర గిగావాట్ల డేటా సెంటర్ల సామర్థ్యంతో రాష్ట్రం అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలువనున్నదని ఐటీ శాఖ చెబుతోంది. ఈ డేటా సెంటర్ల ద్వారా రానున్న ఐదేళ్లలో లక్షన్నర మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ సమక్షంలో కీలక ప్రకటన చేయనున్నారు. గూగుల్ ప్రతినిధులు, గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫో ప్రతినిధులు విశాఖలో గిగావాట్ సామర్థ్యంతో నెలకొల్పబోయే డేటా సెంటర్‌పై అధికారికంగా ప్రకటన చేయనున్నారు. ఈ సంస్థ రూ.87,520 కోట్లతో విశాఖ సమీపంలోని అచ్యుతాపురం, అడవివరం, తుర్లవాడల్లో 500 ఎకరాల్లో మూడు దశల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయనున్నది. రైడెన్ ఇన్ఫో పెట్టుబడులపై శుక్రవారం రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలుపనున్నది.


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం, 10 అక్టోబర్ 2025

www.viswamvoice.com



# మత్స్యకారుల సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తా..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ : మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర పరిశీలన జరిపి మూడు నెలల్లో పరిష్కరిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఉప్పాడ మత్స్యకారులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో మాటా – మంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మత్స్యకార గ్రామాల పెద్దలు, యువత, మహిళలు, స్వచ్ఛంధ సంస్థలతో ముఖాముఖిగా వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఇటీవల సముద్ర వేటలో ప్రమాదవశాత్తూ మరణించిన 18 మంది మత్స్యకారులకు కుటుంబాలకు గ్రూప్ ఏక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ క్రింద తొలివిడతగా ఒక్కరికికీ 5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 90 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తాల చెక్కులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన మాట-మంతి కార్యక్రమంలో ఉప్పాడ, కోనపాపపేట, అమీనాబాద్, మూలపేట తదితర మత్సకార గ్రామాల ప్రతినిధులు కె.రాంబాబు, కె.వెంకటరమణ, సిహెచ్.దావీదు, కొల్లి రాంబాబు, ప్రసాద్, సూరాడ రాజు, ముమ్మిడి జాన్సన్, కొండా వెంకటరమణ, బడే విజయకుమార్, పైడిపల్లి రాజు, మత్స్యకార యువకులు మోసా దేవుళ్లు, వంకా ఎఫేజు, స్వచ్చంద సంస్థ ప్రతినిది సతీష్, మత్స్యకార మహిళ ఉమ్మిడి అమరేశ్వరి పాల్గొని పారిశ్రామిక వ్యర్థాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపముఖ్యమంత్రికి వివరించి పరిష్కరించాలని వినతి చేశారు. సమస్యల పట్ల ఆవేదనతో తొందరపాటుగా ఆందోళనకు దిగినందుకు చింతిస్తున్నామని, ఉపముఖ్యమంత్రి పెద్ద మనసుతో తమ సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరారు.



సభికులు ప్రస్తావించిన సమస్యలు ఇవీ ....

ఉప్పాడ తీరంలోని ఎస్ఈజడ్ లో నెలకొల్పిన పరిశ్రమలు శుద్ధి చేయకుండా తమ వ్యర్థాలను సముద జలాల్లో విడిచి పెడుతున్నందున గడచిన 4, 5 సంవత్సరాలుగా మత్స్య సంపద క్రమేపి తగ్గిపోయి మత్స్యకారులు జీవనోపాధికి ముప్పుగా పరిణమిస్తోంది. ఈ ఏడాది రెండు నెలల పాటు సముద్ర వేట నిషేధ కాలం ముగిసి తరువాత వేటకు వెళ్లిన మత్స్యకారులకు సముద్రంలో చేపలు దొరకక ఆదాయం లేక అల్లాడు తున్నారు. మత్స్యకారులకు వేట నిషేధ కాలం విధించిన సమయంలోనే పరిశ్రమలకు కూడా వ్యర్థాల విడుదలపై నిషేధం విధిస్తే మత్స్య సంపదకు ముప్పు ఉండదు. కొత్తగా నిర్మిస్తున్న హార్బర్ డిజైన్ లోపాల వల్ల సముద్ర అలల కల్లోలం పెరిగి బోట్లు నిర్మాణాలకు గుద్దుకుని ప్రమాదాలు, ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. హార్బర్ డిజైన్ లోపాల సవరణకు రిడిజైనింగ్ చేయించాలి. సముద్రంలో పరిశ్రమలు వేసిన పైపుల వల్ల వలలకు నష్టం వాటిల్లుతోంది. ఉప్పాడ, కోనపాప పేట వద్ద తీరం కోతకు గురి కావడం వల్ల మత్స్యకారులు ఇళ్లు కోల్పోతున్నారు. వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలి. ఉప్పాడ, అమీనాబాద్ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న స్మశాన వాటిక సమస్య పరిష్కరించాలి. పరిశ్రమల ఏర్పాటుకు మత్స్యకారులు వ్యతిరేకం కాదని, అయితే పరిశ్రమల వల్ల తమ జీవనోపాధికి ముప్పు వాటిల్లకుండా కాపాడాలి. పరిశ్రమల వల్ల జీవనోపాధి ప్రభావితమౌతున్న మత్స్యకార కుటుంబాలకు యానాం, ముమ్మిడివరంలలో ఓఎన్జీసి సంస్థ ప్రతి నెలా రూ. 11,500 లు అందిస్తున్నట్లే ఉప్పాడ, తొండంగి ప్రాంత మత్స్యకారుల కుటుంబాలకు ప్రతి నెలా పరిహారం అందించాలి. మత్స్యకార కుటుంబాల్లో చదువుకున్న యువతకు తీరంలో ఏర్పాటైన పరిశ్రమలలో ఇంటర్న్ షిప్ శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వాలి. సెప్టెంబరు నుండి నవంబరు వరకూ స్థానిక సముద్ర తీరంలో అలజడి వల్ల చేపల వేట సాధ్యం కాదని, ఈ సమయంలో పొరుగు ప్రాంతాల్లో వేటకు వెళ్లిన ఉప్పాడ మత్స్యకారులకు అంతర్వేది, మచిలీపట్నం తీరాల్లో లాండింగ్ అయ్యేందుకు అక్కడి మత్స్యకారుల నుండి అభ్యంతరం వ్యక్తం అవుతోంది. మెకనైజ్డ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ 3 వేల లీటర్ల వరకూ ఇస్తుండగా, వాటిలో వాడే ఇంజన్ల తరహా ఇంజన్లతోనే నడుపుతున్న ఫైబర్ బోట్లకు కేవలం 3 వందల లీటర్లకే ఇస్తున్నారు. ఉప్పాడ, కోనపాపపేట తీరంలో జియోట్యూబ్ కొట్టుకుపోయి అలల తాకిడికి ధ్వంసం అవుతున్న బీచ్ రోడ్, గ్రామల్లోకి చొచ్చుకొస్తున్న సముద్రం సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలి. మత్స్యకారుల సమస్యలను సావధానంగా ఆలకించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాటి పరిష్కారాలపై రాష్ట్ర, జిల్లా అధికారులతో చర్చించారు. ఉప్పాడ తీరంలో పరిశ్రమల వ్యర్థాలు సముద్ర జలాల్లో కలుస్తున్న అంశంపై ఎన్విరాన్మెంటల్ ఆడిట్ చేయిస్తామన్నారు. ఈ లోగా మూడు రోజుల్లోపు కాలుష్య స్థాయిపై ప్రాథమిక నివేదిక అందజేయాలని రాష్ట్ర పిసిబి మెంబర్-సెక్రటరీని కోరారు. రెండు, మూడు రోజుల్లో మరో మారు వచ్చి సముద్రంలో వ్యర్థాలను వదులుతున్న ప్రదేశాల్లో కాలుష్య పరిస్థితిని పరిశీలిస్తానన్నారు. నిర్మాణంలో ఉన్న హార్బరు డిజైన్ లోపాలపై ఐఐటి చెన్నై నిపుణల కమిటీ నివేదక ప్రకారం మత్స్యకార బోట్లకు ముప్పు లేకుండా డిజైన్ కరెక్షన్ చేయిస్తామన్నారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి పరిశ్రమలు కూడా అవసరమేనని, అయితే ప్రజల జీవనోపాధికి విఘాతం, లోటు లేకుండా సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగాల్సి ఉందన్నారు. సంప్రదాయ వృత్తులను కాపాడుతూనే మత్స్యకార యువతకు స్కిల్ డవలెప్మెంట్ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉప్పాడ బోట్ల లాండింగ్ అంశంలో అంతర్వేది, మచిలీపట్నం ప్రాంత మత్స్యకారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఓఎన్జీసి తరహాలో పరిహారం అందించే అంశం పరిశ్రమలు, మత్స్య, కాలుష్య నియంత్రణ తదితర శాఖలతో ముడివడిన మల్టీ డిపార్టమెంటల్ అంశమని ఆయా శాఖలను సమన్వయపరచి నిర్ణయించాల్సి ఉందన్నారు. అలల కోత నుండి ఉప్పాడ తీరరక్షణకు అవసరమైన సుమారు 320 కోట్లు నిధులు కేంద్ర హెూం శాఖ నుండి విడుదల కావాల్సి ఉందని, ఇందుకు తాను స్వయంగా డిల్లీ వెళ్లి హెూం మంత్రి అమిత్ షాను కలుస్తాని, వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాలుగైదేళ్లుగా సమస్యలతో సతమతమౌతున్నా అప్పుడు గళం విప్పని మత్స్యకారులు ఇపుడు ఆందోళనకు దిగడం శోచనీయమన్నారు. మత్స్యకారుల సమస్యలకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో చేస్తున్న కృషిని గుర్తించాలని కోరారు. మాట-మంతి కార్యక్రమంలో ప్రస్తావించిన సమస్యలను వచ్చే మూడు నెలలలోపు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, అందుకు సహకరించాలని ఉపముఖ్యమంత్రి మత్స్యకార ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో బాటు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీలు పిడుగు హరి ప్రసాద్, కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీ, వనమాడి కొండబాబు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి అధికారులు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరక్టర్ మైలవరపు కృష్ణ తేజ, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్-సెక్రటరీ ఎస్.శరవరణ్, మత్స్యశాఖ కమీషనర్ రామ్ శంకర్ నాయక్, రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ హాజరయ్యారు.

















# జస్టిస్ గవాయిపై దాడి అంటే పవిత్ర న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే..

## అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడమంటే రాజ్యాంగాన్ని కాల్చడమే..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం పట్ల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గవాయిపై ఒక న్యాయవాది కోర్టు హాలులోనే దాడికి యత్నించడాన్ని అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు బి.జార్జి ఆంటోని మాట్లాడుతూ న్యాయ వ్యవస్థవల్లే దేశంలో ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉందని, సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయదేవతకు మొదటి బిడ్డ అని న్యాయ వ్యవస్థ అంతా ఆమె కుటుంబమే నని అలాంటి సీజేఐపై దాడి అంటే పవిత్ర న్యాయ వ్యవస్థపై దాడి చేయడమే నని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సీజేఐ గవాయి ఒక కులాన్నిగాని మతాన్ని కాని విమర్శించలేదని సోదరభావంతో ఆ న్యాయవాదికి సలహా ఇచ్చారని బద్దే జార్జి ఆంటోని పేర్కొన్నారు. ఆ సలహాను సానుకూల ధృక్పథంతో స్వీకరించకుండా కోర్టులోనే ఏకంగా సీజే పై దాడి చేయడం ప్రజాస్వామ్య వాదులను ఆందోళనకు గురి చేస్తోందని అన్నారు.అందుకే తక్షణం న్యాయ మూర్తుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని జార్జి ఆంటోని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడమంటే ఆయన చేతిలోని రాజ్యాంగాన్ని కాల్చటమేనని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బద్దే జార్జి ఆంటోని కోరారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా సోమేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎ.ప్రసాద కుమార్,సి.హెచ్.లూథర్ ఫెడ్రిక్, ఉపాధ్యక్షుడు కుసుమ సాయిబాబా,కో ఆర్డినేటర్ కొంకి రమేష్, సలహాదారులు వి.డేవిడ్ రాజు,కె.శేషగిరిరావు,కార్యవర్గ సభ్యులు సి.హెచ్. సరస్వతిరావు, డి.ఆర్.పి. బాబు,ఎస్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రి అందచేసిన

# చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు

## ఇంజనీరింగ్ విద్యార్థినీకి రూ.20 వేల ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గౌతమ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్చంద సేవా సంస్థ అయిన చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఓల్డ్ టౌన్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలకు రూ.50 వేలు విలువ చేసే కంప్యూటర్ ప్రింటరు అందచేశారు. విద్యార్థినీ విద్యార్థుల సులభ అభ్యాస నిమిత్తం పాఠశాల వారి అభ్యర్థన మేరకు కంప్యూటర్ ప్రింటరు,మరియు ఇంజనీరింగ్ విద్యార్థినీ ముద్దుల ఎం.ఎస్.శ్రీ నవ్య విద్యాభ్యాసం నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సహాయం ట్రస్టు ఉపాధ్యక్షులు మద్దుల మురళీకృష్ణ,యియ్యపు మురళీధర్,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా,సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు మండవిల్లి వెంకటరాజు (రాజా),లక్కోజు వీరభద్రరావు ( లక్కోజీ), సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందని గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తాతెలియచేశారు.

సీతానగరం బ్లాక్-వి డీ-కాస్టింగ్ ఇసుక రీచ్‌పై

# ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ : ఆర్డీవో

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలోని సీతానగరం గ్రామంలో గోదావరి నది (అఖండ గోదావరి ఎడమ ఒడ్డు) పరిధిలో ప్రతిపాదిత సీతానగరం బ్లాక్-వి డీ-కాస్టింగ్ ఇసుక రీచ్‌పై గురువారం ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించడం జరిగిందనీ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణ నాయక్ తెలియ చేశారు. ఈ గ్రామ సభను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు పిసిబి, రెవెన్యూ, మైన్స్ శాఖల పర్యవేక్షణలో నిర్వహించారు. సభలో ప్రాజెక్టు వివరాలను ప్రజలకు వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణ చర్యలు, నీటి వినియోగ పరిమితులు, స్థానిక ఉపాధి అవకాశాలు మరియు ఇసుక తవ్వకాల సాంకేతిక అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ సభలో చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకొని తుది నివేదిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. సీతానగరం లో ప్రాజెక్టు యొక్క ప్రస్తుత విస్తీర్ణం 10.343 హెక్టార్లు కాగా, ఇది గోదావరి నది ఎడమ ఒడ్డున సర్వే నంబర్ 210/2, 210/3, 212, 213/1, 213, 214/1, 214/2, 212/1 ల్లో విస్తరించి ఉందని పేర్కొన్నారు. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా సుమారు 2,45,000 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకం జరిపేందుకు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా అనుమతి కోసం ప్రతిపాదించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సమూహాలు, పంచాయతీ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియలో పిసిబి ఈ ఈ శ్రీనివాసరావు, ఎడి మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి, సీతానగరం తహసిల్దార్ ఏ శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.




# రోబోటిక్ సర్జరీలపై అవగాహన..

**తణుకు, విశ్వం వాయిస్ న్యూస్ :** పెరవలి ఎస్సి కమ్యూనిటీ హాల్ నందు రాజమండ్రి కి చెందిన డెల్టా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ రోబోటిక్ సర్జరీస్ మీద గురువారం పెరవలి, కానూరు అర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ నితిన్ రిమ్మలపూడి, డాక్టర్ సుమంత్ మండవ, ఆర్. క్రాంతి కుమార్ పాల్గొన్నారు. అడ్వాన్స్ రోబోటిక్ సర్జరీ ద్వారా హెర్నియా,గర్భాశయ, బేరియాట్రిక్,గాల్ బ్లేడర్ లకు మేజర్ సర్జరీ లు అతి తక్కువ నొప్పితో,తక్కువ ఖర్చుతో చేయునని తెలిపారు.షుగర్ వ్యాధికి సంబంధించి అధునాతన శస్త్రచికిత్స లపై అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా ఈ అత్యాధునిక వైద్యం గురించి అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పిస్తే వీరి ద్వారా ప్రజలకు(పేషెంట్స్ కు) సమాచారం తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైగా సభ్యులు పాల్గొన్నారు.



## ఎడిటర్ వాయిస్

# సంక్షోభాల ఊబిలో అగ్రరాజ్యం

ట్రంప్ వివిధ దేశాలపై విధిస్తున్న దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) ఆ దేశ ఆర్థిక సంక్షోభాన్ని, దాని డొల్లతనాన్ని మరోసారి వెల్లడి చేసింది. సామ్రాజ్యవాదం ఒక పరాన్నభుక్కు. ఇతరులపై ఆధారపడి జీవించట మే దాని విధానం. అమెరికా సామ్రాజ్యవాదం ఇతర దేశాల సహజ వనరులను దౌర్జన్యంగా తరలించుకుపోయి బతుకుతున్నది. వెనుకబడిన దేశాలను బెదిరించడం, దాడులు చేయడం, దేశాల మధ్య యుద్ధాలు ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకోవటం అమెరికా విధానం. కొల్లగొట్టిన విదేశీ వనరులను రక్షణ వ్యవస్థకు, ఆయుధ తయారీకి అత్యధికం ఖర్చు చేయడం వల్ల అది తరచూ ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నది. నేడు అమెరికా ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం అందులో భాగమే. ఈ సంక్షోభ ఫలితంగా ఏర్పడిన నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, నిరుద్యోగం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ వ్యతిరేకత నుండి బయటపడేందుకు విదేశాలనుండి దిగుమతి అవుతున్న సరుకులపై ట్రంప్ విధిస్తున్న దిగుమతి సుంకాలు. %రూశ్రీంశీ =ఝు౯% – నోబెల్‌పై వీడని ట్రంప్ వ్యామోహం %రూ౯జవతీఅంవవఎవత్% మరిన్ని కనుగొనండి సినిమా టిక్కెట్లు ఆన్‌లైన్ కొనుగోలు ఆన్‌లైన్ ప్రకటనల ప్యాకేజీలు జ్యోతిష్య సేవలు ఆన్‌లైన్ బీమా పాలసీలు ఆన్‌లైన్ పర్యాటక ప్యాకేజీలు బుక్ చేయండి జిల్లా వార్తల సేవలు ఆఫ్ బీట్ సేవలు వెబ్‌సైట్ డిజైన్ ధరలు ఎడిటోరియల్ సేవలు ఈ–పేపర్ చందా దిగుమతులపై విధించే సుంకాల వల్ల దేశానికి చాలా డబ్బులు వస్తాయని, దేశం మరింత ధనిక దేశంగా మారుతుందని ట్రంప్ దేశ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు. ఆచరణలో ట్రంప్ అనుకున్నట్లు జరగకపోగా, అందుకు భిన్నమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. సుంకాల పెంపుతో అమెరికా పీకల్లోతు ఆర్థిక కష్టాల్లోకి కూరుకు పోయింది. దేశంలోకి దిగుమతులు తగ్గిపోయి వస్తువుల కొరత ఏర్పడి వాటి ధరలు పెరిగాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. కుటుంబ ఖర్చులు పెరిగాయి. ట్రంప్ వెడల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. 2007లో దేశంలో ఆర్థిక మాంద్యాన్ని అంచనా వేసిన మొదటి ఎకనమిస్ట్ మార్క్ జండీ నేటి అమెరికా గురించి మాట్లాడుతూ.. ట్రంప్ టారిఫ్ ఒక చెత్త నిర్ణయమని తిట్టిపోశాడు. వచ్చే ఏడాది ద్రవ్యోల్బణం 3 నుండి 4 శాతానికి చేరుకుంటుందని హెచ్చరిక చేశాడు. టారిఫ్‌ల పెంపుతో అమెరికా కంపెనీలు తీవ్రంగా నష్టపోతాయని చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు రాబోయే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం 43 శాతం ఉందని 'ఇస్ బ్యాంకు' ఇటీవల నిర్వహించిన సర్వే హెచ్చరించింది. కొత్త సుంకాలు అమల్లోకి వస్తే, మాంద్యం ప్రమాదం 50% కన్నా ఎక్కువ ఉండవచ్చని జెపి మోర్గాన్ బ్రూస్ సాస్మాన్ సూచిస్తున్నాడు. అమెరికా ప్రభుత్వానికి తాత్కాలిక నిధులు సమకూర్చే బిల్లును రిపబ్లికన్లు సెనేట్‌లో ప్రవేశపెట్టగా, దానికి డెమొక్రాట్లు మద్దతు ఇవ్వకపోవటంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ ఖర్చుల గడువు 30 ఆగస్టు, –25 అర్ధరాత్రి ఉదయం 00.01 నిమిషంతో ముగియడం వల్ల సంక్షోభం తలెత్తింది. ఏడు వారాల పాటు ఫెడరల్ ఫండింగ్‌ను పొడిపించే బిల్లును సెనేట్ ఆమోదించపోతే, గత ఏడేళ్లలో అమెరికాలో ఇదే తొలి షట్ డౌన్ అవుతుంది. షట్ డౌన్ అంటే, అమెరికా కాంగ్రెస్ ఫెడరల్ ప్రభుత్వ ఏజన్సీలకు నిధులు కేటాయించేందుకు ఒక చట్టాన్ని ఆమోదించడంలో విఫలమైనప్పుడు, ఆ నిధులు నిలిచిపోతాయి. ఫలితంగా అత్యవసరం గాని ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయి, తాత్కాలిక ఉద్యోగులు సెలవులపై వెళ్లాల్సి వస్తుంది. షట్ డౌన్ ఏర్పడితే దాదాపు 75 వేల మంది ఉద్యోగులపై ప్రభావం పడుతుంది. ట్రంప్ నిర్ణయాల ఫలితంగా గత సెప్టెంబర్ 30 నుండి ఏకంగా లక్ష మంది ఫెడరల్ ఉద్యోగులు తమ విధులకు దూరమయ్యారు. 2025 సంవత్సరం చివరి నాటికి ఈ సంఖ్య 3 లక్షలకు చేరుకుంటుందని అంచనాగా ఉంది. ట్రంప్ ప్రభుత్వం డిఫర్డ్ రెసిగ్నేషన్ పోగ్రామ్ (డిఆర్‌పి)పేరుతో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే సెప్టెంబర్ నెల 30 వరకు ఎలాంటి పని చేయకుండానే పూర్తి జీతం పొందే అవకాశం కల్పిస్తూ రాజీనామాలను ప్రోత్సహిస్తున్నది. దీనికి తోడు కొత్త నియామకాలపై నిషేధం, అనవసరమైన ఉద్యోగుల తొలగింపు చర్యలు ప్రభుత్వం చేపట్టడంతో చాలా మంది ఉద్యోగులు ఒత్తిడికి లోనై ట్రంప్ పథకానికి అనుగుణంగా రాజీనామాల బాట పడుతున్నారు. గత జులైలో ఉద్యోగ గణాంకాలు తగ్గిపోవటం పట్ల సదరు డేటాను ఇచ్చిన బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ (బి ఎల్ఎస్) డైరెక్టర్‌ను ట్రంప్ ప్రభుత్వం తొలగించింది. ట్రంప్ విధానాలను సవాలు చేస్తూ ఉద్యోగ సంఘాలు సుప్రీం కోర్టును ఆశ్రయించగా 8.1 తేడాతో ప్రభుత్వ చర్యను సుప్రీం కోర్టు ఆమోదించి ఉద్యోగుల తొలగింపును సమర్థించింది. షట్ డౌన్ ఏర్పడితే చాలా మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తామని ట్రంప్ బహిరంగంగానే హెచ్చరించాడు. ఆయన విధానాల ఫలితంగా అమెరికా ఉద్యోగ మార్కెట్ బలహీన పడింది. తయారీ వంటి కొన్ని రంగాలు కార్మికులను తొలగించటం ప్రారంభించాయి. 2024లో అమెరికా జిడిపి అభివృద్ధి రేటు 2.6% ఉండగా, 2025లో 1.6% తగ్గిందని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో– ఆపరేషన్ అండ్ డెవలఫ్‌మెంట్ (డిఇసిడి) అంచనాగా ఉంది. 4– సెప్టెంబర్, 25న అమెరికా కార్మిక శాఖ ప్రచురించిన డేటా ప్రకారం 2024 సెప్టెంబర్ ఆ దేశ ద్రవ్యోల్బణం 2.4% ఉండగా, 2025 ఆగస్టు నాటికి 2.9%కి చేరింది. జిడిపి తగ్గి, ద్రవ్యోల్బణం పెరగటం వల్ల ధరలు బాగా పెరిగి వినియోగదారులకు ఖర్చు పెరిగి ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నారు. నేడు అమెరికా అప్పు 37 లక్షల కోట్ల డాలర్లు. ఎకనామిక్స్ టైమ్స్ నివేదిక ప్రకారం 2020లో 23.2 ట్రిలియన్ (ట్రిలియన్ అంటే లక్ష కోట్లు) డాలర్లుగా ఉంటే, గత ఐదు సంవత్సరాల్లో 17 ట్రిలియన్ల అప్పు పెరిగింది. ఈ సంవత్సరంలోనే 40 బిలియన్ డాలర్ల అప్పు చేసింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం



ప్రతీ ఏడాది అక్టోబర్ 10న 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం' జరుపు కుంటున్నాం. నేటి ఔత్సాహిక యువ తరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సత మవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణం లోనే చూస్తున్న. ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలి పేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానిసిక రోగులుగా మారి పోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చి వాళ్ళేననేది నిపుణుల అంచనా అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్ గా వుండేవాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ?! ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి పేరుపిచ్చి, సినిమాల పిచ్చి.. గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతి వాగుడు, మితిమీరిన కోపం... వైద్య పరి భాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇన్సోమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించు కోలేకపోవడమే రుగ్మతను తెచ్చి పెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంత వరకు ఎవరూ మనని తప్పుపట్టారు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభ మవుతుంది. మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. 1). సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం.... కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. 2). అమ్నోసియా... ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చి పోతుంటారు. 3). ఆస్పర్జెర్స్ సింద్రోమ్.... వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరి తోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. 4). మహా ఒత్తిడి... ఈ ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోష కరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపు కునేందుకు ఆసక్తి చూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మ హత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. 5). ఓసీడీ... ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్... అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఉంటుంది. వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. పండుటాకులకూ పసిబిడ్డలకూ పెద్దగా తేడా ఉండదు. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయుం పెరగడంతో వృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతోపాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యా పెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వంద మందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించ వచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. నాడీ సంబంధిత ప్రసరణ వ్యవస్థ (న్యూరో ట్రాన్స్ మిట్టర్స్)...మానసిక రుగ్మతలు మెదడులోని న్యూరో ట్రాన్స్ మిట్టర్స్ అని పిలువ బడే ప్రత్యేక రసాయనాలలో కలిగే అసాధారణమైన సమతుల్యానికి సంబంధం కలిగి ఉంటాయి. మెదడులో ఉండే నాడీ కణాలు ఒకదానితో మరొకటి సంబంధాన్ని నెరపుతూ ఉండడానికి సహకరించు కుంటాయి. ఒకవేళ ఈ రసాయనాలలో సమతౌల్యం లోపించినా లేక అవి సరిగా పనిచేస్తూ ఉండకపోయినా, మెదడులో సంకేతాలు ఒకచోట నుండి మరొకచోటకు సరిగా పంపబడుతూ ఉండవు, మానసిక అనారోగ్య లక్షణాలకు దారి తీస్తాయి. జన్యు శాస్త్రం... కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల మరియు ఇతర అంశాల వల్ల – అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి. అంటు రోగాలు...మెదడు దెబ్బ తినడానికి మరియు మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగి వుంటాయి.

# అపర ధన్వంతరి దీవి గోపాలాచార్యులు

వేదముల వలెనే ఆయుర్వేదం బ్రహ్మచే స్వయంగా తెలుసుకొనబడి, బ్రహ్మ నుండి దక్షప్రజాపతి, ఆయన నుండి అశ్వినీ దేవతలు, వారి నుండి ఇంద్రుడు ఆయుర్వేదమును నేర్చుకున్నారన్నది పురాణ వాక్యం. అనేక వ్యాధులను నయం చేయాలన్న సదుద్దేశంతో భరద్వాజ, ఆత్రేయ, కశ్యప, కాశ్యప, నిమి మొదలగు ఋషులు ఇంద్రుని వేడుకోగా, కాయ, బాల, గ్రహ, ఊర్ధ్వాంగ (శాలక్య), శల్య, దంష్ట్ర, జరా, వృష అను 8 విభాగాలతో కూడిన ఆయుర్వేదమును ఆ ఋషులకు ఇంద్రుడు ఉపదేశించగా , ఆ ఋషులు భూలోకమున శిష్యులకు ఉపదేశించారని, అగ్నివేశుడు మొదటిగా అగ్నివేశ తంత్రము అనే గ్రంథమును రచించగా, ఆయుర్వేద అవతరణ జరిగినట్లు కథనాలు. "ఆయువిం దతివేత్తివా ఆయుర్వేదః" అన్నది నానుడి. అంటే ఆయువును గూర్చిన విజ్ఞానం. ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం కారణంగా, ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ వైద్య ప్రక్రియలు ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేస్తాయని చెబుతారు. భారత దేశంలో సహస్రాబ్దుల నుండి ఆచరణలో ఉన్న ఆయుర్వేదంను నిషేధించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించి అది అశాస్త్రీయం అని నిరూపించటానికి కి ఒక సంఘం ఏర్పరచి, దానితో అశ్వగంధ బలాతిబల మొదలైన మహా మూలికలను నిష్ప్రయోజనం అని నిరూపింప జేసి ఆయుర్వేదాన్ని భూస్థాపితం చేసే తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రమాదం పసిగట్టి భారత వైద్య ప్రతినిధిగా ఎదిరించి నిలిచి "ఆయుర్వేద కాంగ్రెస్ " స్థాపించి ఆసేతు హిమనగం, బర్మా, కాబూల్ లలో పర్యటించి, మహా పండితులను ఏకం చేసి ఉద్యమానికి బాసటగా మద్రాస్ లో ఆయుర్వేద కళాశాల స్థాపించి, అనేక ఆయుర్వేద గ్రంథాలకు సులభ వ్యాఖ్యలు రాసి ప్రచురించి ఆయుర్వేదం మహోన్నత వైద్య విధానం అని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి పండిత దీవి గోపాలాచార్యులు. ఆయన ఆనాడు అంతగా కృషి చేయక పోతే, నేడు ఆయుర్వేదం మచ్చుకైనా కనిపించేది కాదు. దీవి గోపాలాచార్యులు (అక్టోబరు 10, 1872 – సెప్టెంబరు 29, 1920) వైద్య శాస్త్రవేత్త, హిందూ సంప్రదాయ వైద్య పరిశోధకులు, ఆయుర్వేద పండితులు, అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి పూర్వాధ్యక్షులు. ఆయుర్వేద వైద్య చికిత్సకు దేశస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన అపర ధన్వంతరిగా పేరు సంపాదించారు. ఆధునిక కాలంలో ఆయుర్వేద వైద్య చికిత్సకు పునరుజ్జీవం కల్పించారు. దక్షిణా



పథంలో ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు. ఆయన స్వగ్రామం. కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం (దివిసీమ) లోని భావదేవరపల్లి గ్రామం . అయితే బందరులో 1872, అక్టోబరు 10 న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసానం తరం 1886 లో తిరుపతి వెళ్ళి మహంతు పాఠశాలలో కొంతకాలం చదివారు. సంస్కృత భాషాధ్యయనం పూర్తి చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశారు. సామాజిక సేవకు ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్య విధానమే ఉత్తమమని నిర్ధారణకు వచ్చారు. కర్ణాటక రాష్ట్రం చేరి, మైసూరులోని సంస్కృత కళాశాలలో చేరి, ఆయుర్వేద వైద్య విద్యార్థిగా విద్యాభ్యాసం చేశారు. ప్రాచీన హిందూ వైద్య శాస్త్రాలలో ప్రధాన విభాగంగా రూపొందింన ఆయుర్వేద వైద్య చికిత్సా శాస్త్రమును ఔపోసన పట్టారు. 1893 లో వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని రెండేళ్ళపాటు విస్తృతంగా దేశ పర్యటనలు చేశారు. నగరాలలోని, కుగ్రామాల లోని భిషగ్వర్యులను శుశ్రూషతో సేవించి, వైద్య పరిశోధనలు చేశారు. ఆయా ప్రాంతములలోని ప్రకృతి వనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894–95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది. బెంగళూరు లోని థియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, ప్రత్యక్ష శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898–99 లో బెంగళూరు నగరాన్ని కూడా గొప్ప భయంకర ప్లేగు వ్యాధి చుట్టు ముట్టింది. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మైసూరు మహారాజు ఈయనను రాష్ట్ర ఆస్థాన చికిత్సకులుగా నియమించారు. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయ నాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు ఒన కూర్చారు. తర్వాత చెన్నపట్టణం చేరి, శ్రీకన్యకా పరమేశ్వరి ఆయుర్వేద కాలేజి అండ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్ గా, వైద్యులుగా పనిచేశారు. ఇంగ్లీషు రాకున్నా ఎనిమిది భారతీయ భాషలు మీద సాధికారత సంపాదించు కున్నారు. వైద్యులుగా పనిచేస్తున్న సమయం లోనే మద్రాసులోనే ఆయుర్వేదా శ్రమమును నెలకొల్పి, మరణించే వరకు అక్కడే ఉన్నారు. మద్రాసు ఆయుర్వేద కాలేజీకి కొంతకాలం ప్రిన్సి పాల్ గా వ్యవహరించారు. ఆయుర్వేదాంగ శల్యతంత్రము అనే గ్రంథం రచించారు. దేశీయ ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం తీసుకు రావాలనే మహదాశయంతో "ఆయుర్వేదా శ్రమ గ్రంథమాల"ను ఏర్పాటు చేసి వివిధ భారతీయ భాషలలోని ప్రాచీన గ్రంథాలను సేకరించి, ఎంతో అరుదైన వాటిని అనువదింప జేశారు. ఈ గ్రంథమాల నుంచి దాదాపు 22 అతి ముఖ్యమైన వైద్య శాస్త్ర గ్రంథాలు వెలువడినాయి. వాటిలో మాధవ నిదానం, అర్క ప్రణాళిక, ఆయుర్వేద వైద్య పరిభాష, రస ప్రదీపిక, భేషకల్పం మొదలైన శీర్షికలతో ప్రాచీన హిందు వైద్య గ్రంథాలకు తెలుగులో చక్కని వ్యాఖ్యానాలు జోడించి, వివరించారు. ఆయన వైద్య సేవలు గుర్తింపుగా, నాసిక్ (ప్లేగు వ్యాధితో అట్టుడికి పోయిన పట్టణం) లో "ఆయుర్వేద మార్తాండ", కలకత్తాలో "భిషజ్ఞణి" బిరుదులు అందుకున్నారు (1907), అయిదవ జార్జి బ్రిటీష్ పాలక ప్రభుత్వం తరపున "వైద్యరత్న" బిరుదును అందించి (1913) ప్రతిష్ఠాత్మక గౌరవ మన్ననలు అందించారు. ఆయుర్వేద వైద్య జగత్తుకు ప్రచారం కల్పించటానికి అహరహం కష్టించారు. ఆయన జీవితమే భారతదేశ ఆయుర్వేద చరిత్రగా భాసిల్లింది. 1901లో మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో తొలి ఆయుర్వేద కళాశాలను స్థాపించారు. 1902లో చెన్నపురి ఆయుర్వేద ప్రచారిణి సభ ప్రారంభించారు. 1905 లో ఆయుర్వేద కళాశాల తొలి పట్ట భద్రుల బృందం బయటికి వచ్చింది. 1917లో ఆయన అఖిల భారతా యుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశ వ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు. వైద్యరత్న, ఆయుర్వేద మార్తాండ భిష్మణి బిరుదు పొంది ప్రఖ్యాతిచెందారు. దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలో, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు.





## అగ్రహారం గ్రామంలో

# స్మశాన స్థల సేకరణ వివాదాలుకు దారి తీస్తుందా..?

- నాడు భూములు సాగు చేసుకోవడానికి కలెక్టర్ చేతులు మీదగా పట్టాలు
- నేడు 60 సంవత్సరాలు పైబడి సాగు చేసే వారికి కనీసం నోటీస్ లేకుండా నోటి మాటతో కాలి చెయ్యాలని ఆదేశాలు
- ఇదే గ్రామంలో స్మశానం భూములు,గ్రామ కంఠం భూములు ఆక్రమణ
- ఈ ఆక్రమణలు పంచాయతీ నుండి గ్రామ ప్రజలుకు తెలుసు
- ఏనాడూ కూడా వీటిపై రెవిన్యూ సిబ్బందికి పిర్యాదు చేయలేదు
- ఆక్రమణ భూములు మీద పంచాయతీ,రెవిన్యూ సిబ్బంది ఎందుకు పోకష్ చెయ్యడం లేదు
- అనేక అనుమానాలుతో అగ్రహారంలో భూ దందా



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కొనసీమ జిల్లా రామచంద్రపురం మండలం యనమదల గ్రామ పంచాయతీ అంభికపల్లి అగ్రహారం గ్రామంలో ఇటీవల స్మశాన స్థల వివాదం తెలిసిందే. అయితే ఇదే విషయంపై ఈ రోజు తహసీల్దార్ పిలుపు మేరకు ఆఫీస్ కి గ్రామస్థులు వెళ్లడం జరిగింది.అయితే గ్రామస్థులు తమ సమస్య తెలపగా ఎంఆర్ఓ స్పందించి వెంటనే ఆర్ఐ మరియు మండల సర్వేర్, పంచాయతీ సెక్రటరీ సహో బృందం పంపి అక్కడ వున్న ప్రభుత్వ లెండ్ ఎంత ఉందొ కొలతలు తీసుకొని రమ్మని గ్రామ ప్రజలు సమక్షంలో అదేశాలు జారి చేశారు. వెంటనే హుటావుటున రెవిన్యూ బృందం వెళ్ళి రాజా రత్న మెడికల్ కాలేజీ కి కూత వేటు దూరంలో ప్రభుత్వ భూమి ఉంది అని,ఏదో నమమాత్రపు కొలతలు కోలోచి కర్రలు పాతి సరిహద్దు మక్కులు పాతడం జరిగింది. అయితే ఇదే భూమిని గత 50 సంవత్సరాలుపై బడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని దగ్గర నుండి వున్న పల్లంగా కాలి చేసి వెళ్లిపోండి అని అదేశాలు జారి చేస్తూ ఆర్ఐ,మండల సర్వేర్ చెపుతూ మీరు ఇప్పుడు నుండి ఇక్కడ స్మశానంగా ఉపయెగించు కోవచ్చు అని తెలిపారు. దినికి భూమి సాగు చేసే వారితో సహో మిగతా చుట్టుపక్కల భూమిలు వున్న వారు తమకు రాభోయ్యే రోజులలో ఎదురయ్యే సమస్యలు తెలిపారు.ఎదయితే భూమి సాగు చేసుకున్నారో వాళ్ళుకు అప్పట్లో కలెక్టర్ ఆఫీస్ రాజమండ్రి వారు పట్టా రూపంలో ఒక రాత పూర్వకంగా ఒక పత్రం ఇవ్వడం జరిగింది.అయితే ఇలాంటి పట్టా భూమి భూమిలానే యనమదల రోడ్డు నందు నూతనంగా నిర్మించుకున్న వైఎస్ఆర్ ఇల్లు వెనక్కి వెళ్లే మార్గంలో సుమారు 100 సెంట్లు భూమి ఉంది.కాని పంచాయతీకి చెందిన అధికారి అయిన అ భూమి ఇవ్వడం కుదరదు అని,దానికి పట్టా ఉందని, అందుకే ఇక్కడ ఇస్తునాం అని వివరించారు. అయితే నిజానికి ఈ రెండు భూములు కూడా వాటర్ బాడీగా రెవిన్యూ రికార్డులో నమోదుగా ఉంది.కాని సుమారు 100సెంట్లు భూములు వున్న ప్రదేశం వదిలేసి చిన్న చిన్న ముక్కలు చూపించి గ్రామ ప్రజలు సమస్య పరిష్కారం చేశామని చేతులు దులుపెసుకొని వెళ్లిపోయారు. అయితే ఇక్కడ గమనించ వలసిన విషయం ఏమిటి అంటే అంభికపల్లి అగ్రహారం గ్రామంలో చాలా భూములు అక్రమణకు గురైంది ఈ విషయం గ్రామ ప్రజలుకు కూడా తెలుసు, కాని నేడు అవి అందరూ మరచిపోయారు అనుకుంటూ ఇప్పుడు కొత్తగా స్మశానం పేరున భూమి సాగు చేసే వ్యక్తులు మధ్య గొడవలు సృష్టించే విధంగా రెవిన్యూ సిబ్బంది తీరు ఉంది. అక్రమంగా ఆక్రమించిన భూములు కూడా వెలుగులోకి తీసుకొని రావాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ పెయ్యల శ్రీనివాస్ కోరగా రెవిన్యూ సిబ్బంది స్పందించి అవి ఇప్పుడు మేము ఏమీ చేయలేము గతంలో పని చేసిన రెవిన్యూ అధికారులు ముడుపులు తీసుకొని అలా చేసి ఉండవచ్చు అని,ఇప్పుడు మేము వాటి జోలికి పోలేము అని చెప్పడం



హాస్యాపధంగా ఉంది.కాని ఇదే గ్రామంలో గ్రామ కంఠ భూములు అలానే స్మశానంగా వాడికలో వున్న భూములు అక్రమంగా దోచుకొని కట్టడాలు నిర్మించుకొని వాడుకోవడం జరుగుతుంది.కాని ఇవి రెవిన్యూ సిబ్బందికి తెలిసినా గాని కనీస స్పందన లేకపోవడం చాలా అనుమాలకు దారితిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే భూములు సాగు చేసే వారికి రాత పూర్వకంగా రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఒక పత్రం ఇవ్వమని బాధితులు కోరగా మేము అలా ఇవ్వలేము,ఆది మా పరిధి కాదు అని చెప్పడం వింతగా ఉందని భూ సాగు దరులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.రెవిన్యూ సిబ్బంది భూసాగు దారులకు లా అండ్ ఆడర్ సమస్యలు వస్తాయ్ అందుకే మి భూములు స్వాదినం చేసుకుంటున్నాము అని అన్నారే తప్ప ఎటువంటి రాత పూర్వకంగా శాశ్వత స్మశానం అని గాని,స్వాధీనం చేసుకుంటున్నాము అని గాని ఎటువంటి నోటిస్ లు లేకుండా నోటి మాటతో చెప్పడం వెనకాల అర్ధం ఏమిటో అని భూసాగు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిజానికి వాటర్ బాడీ భూములు మట్టి దిబ్బలుగా చేసే హక్కుల రెవిన్యూ సిబ్బందికి వుందా ? సందేహం భూ సాగు దారులలో బలంగా ఉండి.అస్సలు అగ్రహారం గ్రామంలో ప్రభుత్వ భూములు అక్రమంగా దోచుకున్నారా ? అనే వివరాలుతో త్వరలో మి ముందుకు విశ్వం వాయిస్ దినపత్రిక తీసుకొస్తుంది.దీనిపై రెవిన్యూ డివిజన్ సిబ్బంది ఎలా స్పందిస్తారో చూడాలి.

### ప్రమాదంలో గాయపడిన ఏడుకొండలును

## పరామర్శించిన మంత్రి వాసంశెట్టి



**ఐ.పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం దుబ్బిల్లంకలో విజయదుర్గ అమ్మవారిని దర్శించుకుని అనంతరం దుబ్బిల్లంకలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న గుత్తుల ఏడుకొండలుని రాష్ట్ర కార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాడ వాడల కాన్సీరామ్ 19వ వర్ధంతి




**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి వ్యవస్థాపకలు మాన్యశ్రీ కాన్సీరామ్ 19వ వర్ధంతి పెద్దూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలుచిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ :పొలమూరి మోహన్ బాబు పాల్గొని అంబేద్కర్ ఆలోచన విధానం మాన్యశ్రీ కాన్సిరాం భుజాన వేసుకుని భారతదేశంలో దళిత గిరిజన మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఫలాలను అందించిన మహో మేధావి అని ఆయన ఆశయాలు మనందరం కొనసాగించాలని రాజ్యాధికార సాధన దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంకి మునీంద్ర నందిక కృష్ణమూర్తి అయితా బత్తుల వెంకట్రావు ( పాస్టర్) గుదే శ్రీనివాసరావు అయిత బత్తుల ఈశ్వరరావు కొంక విజయ్ కుమార్ పొద్దోకు నాగేంద్ర పొద్దోకు భద్ర తాళ్ల బాబ్జి తాళ్ల భీమారావు కందికట్ల సరస్వతి చీకురుమిల్లి సత్యవతి కోంకి సత్యవతి గుదే నాగరత్నం మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాణాసంచా కేంద్రంలో అగ్నిప్రమాదం బాధాకరం

### మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు డిమాండ్





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామ శివారులో గల శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ బాణాసంచా కర్మాగారంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాద సంఘటన దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం పార్టీ కమిటీ బృందంతో కలిసి ఆయన ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన ఫైర్ వర్క్స్ కర్మాగారంలో సుమారు 50మంది కార్మికులు పనిచేస్తుండగా, 35 మంది మాత్రమే ప్రమాదం జరిగిన రోజు విధులకు హాజరయ్యారని ప్రమాదం సంభవించిన సమయం భోజన విరామ సమయం కావడంతో మరణాల తీవ్రత తగ్గిందని, కాగా ప్రమాదం జరిగిన చోట నీటిని పుష్కలంగా నిలవ చేసి, అగ్నిమాపక చర్యలు ముందస్తుగా ఏర్పాటు చేసుకొని ఉండాలని, ప్రమాదం జరిగినప్పుడు వాటర్ సిస్టం ఓపెన్ కాకపోవడంతో నీళ్లు సమయానికి అందక తీవ్ర ప్రమాదం గా మారిందని అన్నారు.ఆ కారణమే మృతుల సంఖ్య పెరగడానికి దారి తీసింది అయన వాపోయారు. ఫైర్ వర్క్స్ నడిపే ప్రాంతంలో రెవెన్యూ, అగ్నిమాపక దళం, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల పర్యవేక్షణ విరిగా జరగాలని, అలాంటి తనిఖీలు నిర్వహించారా? లేదా? అనేది విచారణ జరపాలని,అలా జరిగి ఉండకపోతే సంబంధిత అధికారులపై తగిన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఫైర్ ప్రమాధం సంభవించిన ప్రాంతంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత పర్యటన చేసినప్పటికీ, మృతులకు ఎటువంటి నష్ట పరిహారం ప్రకటించలేదని, ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు 50 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, క్షతగాత్రుల కుటుంబాలకు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో పలుచోట్ల ఫైర్ వర్క్స్ ఉన్నట్టు మా బృందం గమనించిందని, అధికారులు తక్షణం ఫైర్ వర్క్స్ ఉన్న ప్రాంతాలను తనిఖీ చేసి ఏర్పాట్లపై సమీక్ష చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా సభ్యులు జి దుర్గాప్రసాద్, ఎం.బలరాం, సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు కొవ్వూరి సత్తి రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు, సిఐటియు మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి, అంగన్వాడి నాయకురాలు ఎస్.కృష్ణకుమారి, ఎం.కమల, శ్రీ సత్య, మున్సిపల్ వర్కర్స్ ,యూనియన్ జిల్లా కార్యదర్శి కె.నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న బాణాసంచా తయారీ యూనిట్లు, హెూల్ సేల్ విక్రయ కేంద్రాలకు లైసెన్సులు అనుమతులు భద్రత రక్షణ ప్రమాణాలు అంశాలలో మూడు రోజు లపాటు పర్యవేక్షణ బృందాలు వెళ్లి తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్డీవోలు డీఎస్పీలు తాసిల్దార్లు అగ్ని మాపక విపత్తుల స్పందన అధికారులు లేబర్ డిపార్ట్మెంట్ కారులతో బృందాలు ఏర్పాటు చేసి బాణాసంచా తయారీ యూనిట్లు, హెూల్ సేల్ దుకాణాలను సందర్శించి మూడు అన్ని అంశాలలో భద్రత రక్షణ అనుమతులు గుర్తింపు పొందిన కార్మికులు పనిచే స్తున్నది లేనిది పరిశీలన చేయాలని ఆదేశించారు. బుధవారం జిల్లాలో జరిగిన అవాంఛ నీయ సంఘటనలు పునరావతం కాకుండా నేటి నుండి ఈ మూడు రోజులపాటు తనిఖీలు నిమిత్తం తయారీ యూనిట్లను హెూల్ సేల్ వ్యాపారాలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా బాణా సంచా తయారీ యూనిట్లు 18 వరకు ఉన్నాయని, అదేవిధంగా హెూల్సేల్ డీలర్లు 19 మంది వరకు ఉన్నారని ఆయన తెలిపారు జిల్లా ఫైర్ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవ హరిస్తారని వీరి ఆధ్వ ర్యంలో నియమింపబడ్డ తనిఖీ బృందాలు 18 తయారీ యూనిట్ లను 19 హెూల్సేల్ కేంద్రాలను వెలసి 37 యూని ట్లను క్షుణ్ణంగా సేఫ్టీ నామ్స్ పాటించినది అదే విధంగా లైసెన్సులు అను మతులు పొందినది లేనిది క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి పాయింటు నమోదు చేస్తూ తయారీ యూనిట్లకు విడిగా హెూల్సేల్ యూనిట్ల కు వేరే విధంగా రూపొందిం చిన ప్రొఫార్మాలో వివరాలు నింపి శనివారం సాయంత్రా నికి కలెక్టరేట్కు అందించాల న్నారు. ఆవాసాలకు దూరం గా నిబంధనల మేరకు తయారీ యూనిట్లు నిర్వ హిస్తున్నది లేనిది క్షుణ్ణంగా పర్యవేక్షించాలని మైనర్ ఉల్లంఘనలకు పాల్పడిన వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. బాణాసంచా తయారీలో ప్రామాణికంగా వాడే రసాయనాలు కాకుం డా హాని కరమైన, పెద్ద శబ్దా లు కాలుష్యాలు యాపించే మెటీరియల్ వినియోగిస్తున్న అంశాలపై జిల్లా కాలు ష్య నియంత్రణ మండలి అధికా రులు పర్య వేక్షించి నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా బాణాసంచా తయారీలో నిర్దేశిత నిష్పత్తిలో రసాయనాలను వాడుతున్నది లేనిది పరిశీలించాలన్నారు. ప్రతి యూనిట్ ప్రామాణిక కండిషన్స్ భద్రతా రక్షణ చర్యలు కొరకు తీసుకుం టున్న చర్యలను నిశితంగా పరిశీలించి నివేదిక సమ ర్పించాలన్నారు. ప్రతి యూనిట్ వద్ద అగ్నిమాపక నిబంధనల ప్రకారం ప్రవేశం బయట మార్గాలు ఉన్నా యో లేదో పరిశీలించి మాక్ డ్రిల్ మాదిరిగా నిర్వాహ కులకు కార్మికులకు భద్రతా ప్రమాణాలు పట్ల అవగా హన కల్పించా లన్నారు ప్రతి యూనిట్లో శిక్షణ పొందిన కార్మికులు ఇతర కార్మికుల వివరాలను భీమా పట్టింపు కై ఒక ఏడాదిలో ఎంత మంది కార్మికులు పనిచే స్తున్నది వారందరూ వివ రాలు ఈ శ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదే శించారు. స్కిల్లింగ్ వర్కర్స్ సర్టిఫికెట్లను పరిశీలించాల న్నారు. ప్రతి యూనిట్లో శిక శిక్షణ పొందిన డిజిగ్నేటెడ్ పర్సన్ ఉన్నది లేనిది పరిశీ లించి ఎన్ఫోర్స్ చేయాలన్నా రు. ఈనెల 20వ తారీఖున దీపావళి పండుగ పుర స్కరించుకొని ఎంతమంది వర్తకులు షాపులు నిర్వ హిస్తారో వారం రోజులు ముందుగానే తెలుసుకొని షాపుల నిర్వహణ కొరకు స్థలాలను ఎంపిక చేసి విక్రయాల కొరకు తాత్కాలిక లైసెన్సులను అంద జేయాలన్నారు. విక్రయ సమూహాల వద్ద భద్రతా చార్యలను అగ్రిమాపక పోలీస్ సిబ్బంది గత అను భవాలను దృష్టిలో ఉంచు కొని భద్రత రక్షణ పట్ల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. బాణా సంచా తయారీ యూనిట్ల వద్ద 10-15 కేజీల సామాగ్రి తయారైన వెంటనే వేరే చోటకు తరలించి భద్రపరిచే చర్యలను తీసు కునేలా అవ గాహన కల్పించాలన్నారు. నూటికి నూరు శాతం భద్రతా ప్రమా ణాలను తప్ప నిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య దూరం 3 మీటర్లు ఉండాలని ఎదు రుగా ఎటువంటి దుకాణాలు నిర్వహించరాదని ఎల్ షేప్ మాదిరిగా దుకాణాలు నిర్వహించాలన్నారు. ప్రజా భద్రత దృష్ట్యా ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన ఉపేక్షించరాదని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి బాణాసంచా తయారీ కేంద్రంలో అనుమతి & లైసెన్స్ ఉండాలన్నారు 18 ఏళ్లకు దిగువ ఉన్న పిల్లలను తయారీ పనుల్లో నిర్మూలించాలన్నారు.గోదాముల్లో కనీస భద్రతా ప్రమాణాలు ఇసుక, నీరు, అగ్ని నియంత్రణ పరికరాలుఏర్పాటు చేయాల న్నారు.విద్యుత్ సరఫరా విస్తరణ తగ్గించాలనీ, రసాయనాల నిల్వ, వాడకానికి కఠిన నియంత్రణలు అమలు చేయాలన్నారు. కార్మికులకు బీమా సౌకర్యంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది శిక్షణ పొందింది లేనిది పర్యవేక్షిం చాలన్నారు రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖ అధికారులు తయారీ, నిల్వ కేంద్రాలను తనిఖీలు నిర్వ హించాల న్నారు.లైసెన్సు వివరాలు, రెన్యూవల్ సమాచారం పరిశీలించాలన్నారు. రసాయనాల నిల్వ, అగ్నిప్రమాద చర్యలు, కార్మి కుల భద్రతా ప్రమాణాలు గమనిం చాలన్నారు.నివాస గృహాల్లో అక్రమంగా నిల్వ ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. షాపుల్లో & తయారీ కేంద్రాల్లో బాణా సంచా సామాగ్రి, అగ్ని ని యంత్రణ పరికరాలు తనిఖీ చేయాల న్నారు.ప్రమాద నివారణ పరికరాలకు నిర్వహణ & తనిఖీలు చేయాలన్నారు. రసాయ నాల వాడకానికి గరిష్ట పరిమితి పాటించేలా చూడాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ చర్యలు తనిఖీలు దీపావళి సమయంలో ప్రమాదాల నివారణకు కీలకంగా నిలుస్తాయన్నారు. అన్ని శాఖల అధికారులు, నిర్లక్ష్యం లేకుండా సమగ్రంగా తనిఖీలు చేయాలన్నారు.

## బాణాసంచా నిల్వ వుంచిన ఇంటిపై దాడి చేసిన పోలీసులు

### 30 వేల రూపాయల విలువ కలిగిన బాణాసంచా సీజ్ - ఎస్పి రాహుల్ మీనా ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం నగర పంచాయతీ పరిధిలో ఒక ఇంట్లో అక్రమంగా బాణాసంచా నిల్వ చేసినట్లు పోలీసులకు సమాచారం రావడంతో ముమ్మిడివరం ఎస్సై జ్వాల సాగర్ లైసెన్సు లేని ఇంటిపై దాడి చేసి సుమారు గా 30 వేల రూపాయలు ఖరీదు కలిగిన బాణాసంచాను సీజ్ చేసి కుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎస్సై జ్వాల సాగర్ తెలిపారు. కొమరిపాలెం బాణాసంచా ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంతో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలతో పట్టణంలో అక్రమంగా నిలువ ఉంచిన బాణాసంచా గోడౌన్లపై గురువారం ఉదయం నుండి దాడులు నిర్వహిస్తున్నట్లు ఎవరైనా అక్రమంగా బాణాసంచా నిల్వ చేస్తే మందు గుండు సామగ్రిని సీజ్ చేసి నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జ్వాలా సాగర్ తెలిపారు.



## కాలుష్య నియంత్రణ, తీరప్రాంత రక్షణకు

# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

### ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లా కేంద్రం కాకినాడలోని బంగాళాఖాతం సముద్ర తీర ప్రాంత రక్షణకు, సముద్ర నీటి, వాతావరణ కాలుష్య నియంత్రణకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఉప్పాడ కొత్తపల్లిలో మత్స్యకార సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మత్స్యకారుల జీవనోపాధికి కలిగే ఇబ్బందులను తాను అర్థం చేసుకో గలనని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసాఇచ్చారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రమల కాలుష్యం వల్ల చేపల వేట దెబ్బ తింటోందని, మత్స్యజాతి అంతరించి పోతోందంటూ పది రోజుల క్రితం మత్స్యకార సోదరులు చేపట్టిన ధర్నాల పట్ల ఉప ముఖ్యమంత్రి తన సానుభూతిని వ్యక్తం చేశారు. గురువారం ఉదయం కాకినాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులతో, మత్స్యకార సంఘాల నాయకులతో కూర్చొని కూలంకషంగా చర్చించారమని తెలిపారు. మత్స్యకారుల భరోసా కింద సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలో రూ. 20 వేలు భృతి అందించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సముద్రంలో వేటకెళ్లి ప్రాణాలు కోల్పోయిన 18 మంది కాకినాడ జిల్లా మత్స్యకార కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందలేదని తెలిసి, తక్షణమే ఐదుగురికి అందజేశానని, మిగిలిన 13 మందికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 90 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నక్కపల్లి ఎస్ఈజెడ్, తునిలోని దివీస్, అరబిందో వంటి పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల మత్స్య సంపద అంతరించిపోవడం ప్రధాన సమస్యని గుర్తించామన్నారు. ఉప్పాడ రక్షణ గోడ నిర్మాణం అత్యవసరమని, దీని కోసం కేంద్ర ప్రభుత్వానికి రూ. 323 కోట్ల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ నెల 14న ఢిల్లీలో కేంద్ర గృహ సహాయక కార్యదర్శి ఆధ్వర్యంలో జరగబోయే సమావేశంలో దీనిపై చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. "ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ ఖచ్చితంగా నిర్మించబడుతుంది" అని స్పష్టం చేశారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉప్పాడ నుండి కొనపాప పేట వరకు రూ. 5.65 కోట్లతో తీర రక్షణ పనులు



చేపడుతున్నట్లు తెలిపారు. మూలపేట హార్బర్‌లో డిజైన్ లోపం వల్ల పడవలకు నష్టం జరుగుతోందని, దీనిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇతర ప్రాంతాలకు వేటకు వెళ్లే ఉప్పాడ మత్స్యకారులకు స్థానిక మత్స్యకార సంఘాలతో ఏర్పడే గొడవలపై కూడా దృష్టి సారించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ - పరిశ్రమలు కాలుష్యంపై మాట్లాడుతూ తాను ఎన్విరాన్‌మెంట్ మినిస్టర్‌గా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బాధ్యత తీసుకున్న తర్వాత పరిశ్రమలను భయపెట్టకుండా, వాటిని సరైన మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు తాము వ్యతిరేకం కాదని, అవి అభివృద్ధికి, ఉపాధికి అవసరమని, అయితే అవి కాలుష్యం కలిగించ కూడదని మత్స్యకార సంఘాలు కోరినట్లు పేర్కొన్నారు. కాలుష్య వ్యర్థాలను శుద్ధి చేయకుండా సముద్రంలో కలపడం వల్లనే మత్స్య సంపద దెబ్బతింటోందని, ఇది వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన పరిశ్రమల నుండి వచ్చిన సమస్యని వివరించారు. "వ్యర్థాలను, కాలుష్యాలను ఎంత శుద్ధి చేసి పంపుతారు అన్నదే మా ప్రశ్న" అని స్పష్టం చేశారు.

#### 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు

పరిశ్రమల కాలుష్యం, ఇతర మత్స్యకార సమస్యల పరిష్కారానికి ఒక ప్రాపర్ యాక్షన్ ప్లాన్ రూపొందించ డానికి కనీసం 100 రోజుల సమయం కావాలని ఉప ముఖ్యమంత్రి మత్స్యకారులను కోరారు. "మూడు నెలల నుండి 100 రోజుల సమయం కావాలి. ఆ 100 రోజుల్లో నేను ఒక రోడ్ మ్యాప్, ఒక పరిష్కార మార్గం సిద్ధం చేసి, అవసరమైతే క్యాబినెట్‌లో, అసెంబ్లీలో కూడా మాట్లాడి మీకు న్యాయం జరిగేలా ముందుకు తీసుకెళ్తాను" అని అన్నారు. తాను స్వయంగా పడవలో వెళ్లి కాలుష్యం ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తానని, పరిశ్రమల పొల్యూషన్ ఆడిట్ చేయిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ పరిష్కారాలు లేదా స్వల్పకాలిక ప్రయోజనాల కోసం తప్పుడు హామీలు ఇవ్వబోనని, పర్మనెంట్ సొల్యూషన్ కోసమే కృషి చేస్తానని స్పష్టం చేశారు. "నేను మీ చేత తిట్లు తినడానికైనా సిద్ధం కానీ, బ్యాక్ డోర్ పనులు చేయను" అని తెలిపారు. ప్రతి 10 రోజులకు ఒకసారి మత్స్యకారుల కమిటీతో చర్చించి పురోగతిని తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఇది తన మొదటి సమావేశమని, మత్స్యకారుల సమస్యను సంపూర్ణంగా అర్థం చేసుకున్నానని, ఒక డిప్యూటీ సీఎంగా కాకుండా, ఎమ్మెల్యేగా కాకుండా, వారిలో ఒకడిగా ఉండి సమస్యను పరిష్కరిస్తానని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేనా ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవేదనలో ఉన్నారు.... ఆదుకోండన్నా....

### ఉప ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే యనమల దివ్య



**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** 'వేట లేదు.. పాటు లేదు..ఉపాధి లేదు..ఉద్యోగం లేదు..మా తొండంగి ప్రాంత మత్స్యకారుల జీవనం ఆగమ్యగోచరంగా ఉంది సార్...వారు ఆవేదనలో ఉన్నారు.. ఆందోళనలో ఉన్నారు.. దయచేసి ఆదుకోండి అంటూ తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను కోరారు. మత్స్యకారుల జీవనోపాధి, వారి స్థితిగతుల అంశంపై గురువారం కాకినాడ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన మత్స్యకారులతో మాటామంతీ కార్యక్రమానికి యనమల దివ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తో కొద్దిసేపు యనమల దివ్య మాట్లాడారు. తుని నియోజకవర్గ పరిధిలో తొండంగి మండల ప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకారుల ప్రస్తుత జీవన స్థితిగతులను దివ్య వివరించారు. వివిధ అంశాలతో కూడిన ఓ వినతి పత్రాన్ని పవన్ కళ్యాణ్ కు అందించారు. ఫార్మా కంపెనీల కారణంగా మత్స్యకారుల బతుకులు తలకిందులు అయ్యాయని చెప్పారు. మత్స్య సంపద రోజు రోజుకు తగ్గిపోవడంతో వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రోజువారి పాటు లేక మత్స్యకార కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మా కంపెనీలు మత్స్యకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జాప్యం చేయడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వారికి అండగా నిలిచి 'మీ పక్షాన మేమున్నాం' అనే ధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా తానుతుని నియోజకవర్గ పరిధిలో మత్స్యకారుల సంక్షేమానికి తాను తీసుకుంటున్న చర్యలను డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి దివ్య తీసుకెళ్లారు. తొండంగి మండల మత్స్యకారులను ఆదుకునే విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పవన్ తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 1.25 లక్షలు ఎమ్మెల్యే విరాళం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడిలో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆలయానికి నేల కప్పుగా గ్రానైట్ పాలకులను వేసేందుకు అవసరమైన సొమ్ముల కోసం ఎమ్మెల్యేను ఆలయ నిర్మాణ కర్తలు లోగడ అభ్యర్థించారు. ఈ దైవ కార్యానికి తన వంతు భాగస్వామ్యంగా ఒక కొమ్ము కాయడానికి అప్పుడు సంతోషంగా తన అంగీకారాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 1,25,000 లను తన వంతు నగదు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఏలేశ్వరం మండలం పెద శంకర్లపూడి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఆలయ నిర్మాణం పట్ల భక్తి భావంతో ఎమ్మెల్యే చూపిన దాతృత్వం, ప్రోత్సాహానికి ఆలయ నిర్మాణ కర్తలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## రౌతులపూడి-శంఖవరం-కత్తిపూడి రోడ్లకు రూ. 8.50 కోట్లు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి-శంఖవరం ప్రధాన రహదారి పునర్నిర్మాణానికి రూ. 3.50 కోట్లు మంజూరైనట్టు పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ వెల్లడించారు. రాష్ట్ర రహదారులు (స్టేట్ హైవేస్) శాఖ నుంచి మంజూరైన ఈ నిధులతో రౌతులపూడి శివాలయం నుంచి శంఖవరం వాణి నవదుర్గ ఆలయం వరకూ ఉన్న మొత్తం 6.400 కిలోమీటర్ల పొడవునా తారు (బ్లాక్ మెటల్) రోడ్డును మళ్ళీ తారు రోడ్డుగా పునర్నిర్మించి అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు జీర్ణావస్థకు చేరుకుని ప్రయాణీకులు రేయింబవళ్లు పలలు ఇబ్బందులను ఎదుర్కొంటూంటే ఎమ్మెల్యేగా వరుపుల సత్యప్రభ అధికారం చేపట్టాక ఈ రోడ్డుకు నిధులను ఆమె మంజూరు చేయించారని సురేష్ తెలిపారు. మండల కేంద్రం శంఖవరంలోని తన స్వగృహంలో గురువారం సాయంత్రం 6 గంటలకు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన వెల్లడించారు. అలాగే శంఖవరం-కత్తిపూడి తొమ్మిది

తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్



కిలోమీటర్ల తారు రోడ్డు పునర్నిర్మాణానికి కూడా రూ. 5 కోట్ల మేరకు నిధుల మంజూరుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రతిపాదనలు పంపించారని, ఇది ప్రభుత్వంలో నంబరింగ్ అయ్యిందని, దీనికి భవిష్యత్తులో నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే సత్యప్రభ చెప్పారని సురేష్ వెల్లడించారు. ఈ రోడ్డులో పూర్తి నిడివినా తారు రోడ్డును నిర్మిస్తూ అవసరమైన చోట మధ్యమధ్యలో ముక్కలు ముక్కలుగా కాంక్రీటు సిమెంట్ రోడ్లను నిర్మిస్తారని సురేష్ పేర్కొన్నారు. రౌతులపూడి-ఎస్.అగ్రహారం సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవునా ఉన్న రోడ్డును కూడా పునర్నిర్మించేందుకు బ్లాక్ మెటల్ క్వారీల (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ ఫండ్స్) నుంచి నిధులను జిల్లా కలెక్టర్ కలెక్టర్ షన్ మోహన్ సగిలి మంజూరు చేసారని సురేష్ వెల్లడించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శంఖవరం శ్రీసీతారామస్వామి దేవాలయం జీర్ణోద్ధరణకు కూడా కల్చరల్ ఫంక్షన్స్ గ్రాంట్ స్కీం నుంచి రూ. 40 లక్షల నిధుల మంజూరుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఎమ్మెల్యే పంపించారని సురేష్ వెల్లడించారు. మొదట దీనికి రూ. కోటితో ప్రతిపాదనలు పూర్తి చేసారని, ఐతే దీనికి 33 శాతం ప్రజా విరాళంగా రూ. 33 లక్షలను చెల్లించాల్సి వస్తుందని, వీటీకి బదులు 40 లక్షల నిధులకు కుదించామని వెల్లడించారు. అలాగే స్థానిక కృష్ణాలయం వీధిలో ఇప్పటికే చిన్నపాటి ఆలయంగా ఉన్న దుర్గమ్మకు శాశ్వత ప్రాతిపదికన పెద్ద ఆలయాన్ని నిర్మించేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని రెవిన్యూశాఖ అధికారులను ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారని, ఇక్కడ త్వరలో రెండు నుంచి మూడు సెంట్లు భూమిని మంజూరు చేయిస్తారని, 15 తేదిన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని సురేష్ వెల్లడించారు. దుర్గా భక్త సమాజం ఆధ్వర్యంలో కారుకొండ శ్రీనివాస్ నేతృత్వంలో ఇక్కడ చక్కటి ఆలయాన్ని నిర్మిస్తాం అన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం వెనుక ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుకు అదనపు బోర్ వెల్ ఏర్పాటుకు రూ. 5 లక్షలను కలెక్టర్ ద్వారా ఆమె మంజూరు చేయించారని, ఆ ప్రకారం ఏర్పాటు చేసామని సురేష్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మంచి మంచి అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేపడతారని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## వసతిగృహాలకు వసతులు కల్పనలో
# ఎలాంటి లోటు లేదు..

**- బీసీ బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐదేళ్ళ వైసీపీ పాలనలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను గాలికి వదిలే శారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ15 నెలల్లో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. గణేష్ చౌక్‌లో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు అందుతున్న సదుపాయాలు, రక్షణ చర్యలు గురించి ఆయన ఆరా తీశారు. సదుపాయాలు బాగున్నాయని, భోజనం కూడా బాగుంటోందని, పాలు,గుడ్డు ఇస్తున్నారని, రక్షణ చర్యలు కూడా చేపట్టారని, తామంతా నిశ్చింతగా ఉన్నామని బాలికలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో ఆనందంగా చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఈ హాస్టల్ లో ఉన్న 20 మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండేవని 100 మంది బాలికలు ఉంటే కేవలం రెండు మాత్రమే పని చేసేవని ఆయన అన్నారు. బాలికలు విద్యాల యాలకు వెళ్ళడానికి తెల్లవారు జామున లేచి తయారవ్వాల్సివచ్చేదని ఆయన గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే సీఎస్సార్ నిధులతో వసతి గృహంలో మరుగుదొడ్లు బాగు చేయించి అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చా మని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అలాగే వై.జంక్షన్ వద్ద ఉన్న బాలుర వసతి గృహంలో కూడా మరుగుదొడ్లు బాగుచేయించామని, అదనంగా మరుగుదొడ్లు కట్టించామని, 30 మరుగుదొడ్లు అందుబాటు లోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న ఎస్టీ వసతి గృహంలో కూడా సీఎస్సార్ నిధులతో సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు. ఇక్కడ రంపచోడవరం, మారేడుమిల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ 15 నెలల్లో పేపరుమిల్లు తదితర వాటినుంచి రూ.86 లక్షల సీఎస్సార్ నిధులతో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రైతు బజారు వెనుక కొందరు ఆకతాయిలు మద్యం,మాదక ద్రవ్యాలు సేవించడం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టామని, స్థానిక వ్యాపారులు ఈ బాధ్యత తీసుకోవాలని సూచించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆకతాయిల తీరు మారకపోతే వారిని జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకై అడుగులు వేయాలి

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి...**
**దుళ్ల గ్రామంలో బ్యాట్మెంటన్ కోర్టులను ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల..**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల ద్వారా ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతతను పొందవచ్చని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు.పాఠశాల క్రీడా స్థలాన్ని శుభ్రపరిచి విద్యార్థులకు ఆటలు ఆడుకునే విధంగా రూపుదిద్దాలని ఎమ్మెల్యే గోరంట్ల తన స్వీయనిధులు లక్ష రూపాయలు కేటాయించిన విషయం తెలిసినదే. ఈరోజు స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల క్రీడా మైదానాన్ని శుభ్రం చేసి, విద్యార్థులు ఆడుకునే విధంగా ఏర్పాటు చేసిన, వాలీబాల్, బ్యాట్మెంటన్ కోర్టులను ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు తమ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు. ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని, తల్లితండ్రులు పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎం.పీ.పీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, ఏ.పీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, అన్నందేవుల చంటి, గుర్రపు సత్యనారాయణ, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, చిట్టూరి అమ్మిరాజు, ముద్రగడ జెమ్మి, సూరపురెడ్డి భరత్, స్కూల్ కమిటీ సభ్యులు చింత శ్రీను, గోపి ప్రసాద్, యన్నమణి లక్ష్మీపతి, చిట్టూరి వెంకన్న చౌదరి, కాయలు సత్యనారాయణ, కంటిపూడి శ్రీను, కొలపాకుల సత్తిబాబు మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పట్ల కార్మిక మంత్రి నిర్లక్ష్య ధోరణి తగదు..

**- భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం ఎక్కడ..? - ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**
**- సమస్యలు పరిష్కరించ కపోతే నిరసనలు చేపడతాం.. - ఎపి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ హెచ్చరిక**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ ఓ ప్రకటనలో డిమాండ్ చేసారు. బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలలో వందరోజులలో భవన నిర్మాణ కార్మికులందరికీ కూడా న్యాయం చేస్తామని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి భవన నిర్మాణ కార్మికులు కన్పించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులు బిల్డింగులు కడితే, చెస్ ద్వారా వందలాది కోట్ల రూపాయలు వస్తున్నాయని గుర్తుచేసారు.రూ 110 చలానా,రూ 60 రెన్యువల్ కట్టించుకుంటున్నారని, మరి సొమ్ము ఎక్కడికి వెళుతోందని ఆయన ప్రశ్నించారు.కార్మిక శాఖ మంత్రి సుభాష్ కార్మికుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని బొజ్జ రామకృష్ణ ఆవేదన చెందారు.కార్మికుడు ఎంతో వేదన పడుతూ కన్నీటి బాధలు పడుతున్నాడని, కనీసం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల పట్ల ఏ విధంగా స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులు ఓట్లు కావాలి తప్ప కార్మికుల వేదన ఆవేదన అవసరం లేదా అని రామకృష్ణ ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన విధానంలోనే ఇప్పుడు చేస్తున్నారని, సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున బాబి బాధ్యతలు చేపట్టి నెలలు గడుస్తున్నా, కేవలం ప్రభుత్వం నుంచి మీరు తీసుకునే జీతభత్యాలు మాత్రమే తీసుకుంటున్నా రనే తప్ప కనీసం కార్మికుల మీద మనసు పెట్టడం లేదని ఆయన విచారం వ్యక్తంచేసారు.అసెంబ్లీలో కార్మిక శాఖ మంత్రి అధికారులు ఇచ్చిన వివరణ చదువుతూ కాలక్షేపం చేస్తున్నారే తప్ప కార్మికులకు ఎటువంటి ఒరిగే ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు. పక్కనే ఉన్న తెలంగాణలో కార్మికుల పట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తూ పలు పథకాలకు దారి చూపించారని, ఆంధ్రాలో మాత్రం కార్మికుల పట్ల ఎంత వివక్షత చూపడం చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు.ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు పసుపు కుంకుమ,చంద్రన్న భీమా అనే విధానం పెట్టి సంక్షేమ బోర్డుకి తూట్లు పొడిచారని, ఈరోజున సంక్షేమ బోర్డు ఉండి కూడా ఎందుకు నిధులు రిలీజ్ చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. డూప్లికేటు అనే పదాన్ని వాడుతూ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కార్మిక శాఖ మంత్రి తక్షణం పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఆటో వారికి వాహన మిత్ర అనే పేరు చెప్పి అతి తక్కువ సమయంలో రూ 15 వేలు బ్యాంక్ అకౌంట్లో వేసిన ముఖ్యమంత్రికి భవన నిర్మాణ కార్మికులు కనిపించకపోవడం దారుణమని అన్నారు. మాకు రావలసిన మ్యారేజ్ స్కీమ్ కావచ్చు, డెలివరీ స్కీమ్ కావచ్చు, యాక్సిడెంట్‌లో అవయవాలు కోల్పోయిన వారికి బెనిఫిట్ కావచ్చు సహజ మరణం బెనిఫిట్ కావచ్చు, యాక్సిడెంట లో మరణించిన వారికి బెనిఫిట్ కావచ్చు కార్మికులు పిల్లలకి స్కాలర్షిప్ విధానం కావచ్చు, నేషనల్ అకాడమీ కోర్సులో ట్రైనింగ్ విధానం కావచ్చు సంక్షేమ బోర్డులో నిలిచిపోయిన దాదాపు ఆరు వేల క్లైయిమ్స్ విడుదల చేయాలని రామకృష్ణ డిమాండ్ చేసారు. ఈ మధ్యకాలంలో ఎంతోమంది భవన నిర్మాణ కార్మికులు పిట్టల రాలిపోతున్నా, ప్రభుత్వం నుంచి భరోసాగా ఒక రూపాయి కూడా కార్మికుడికి అందలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలను ,డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు భారీ ఎత్తున చేపడతామని ఆయన ప్రకటించారు.

# ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..

**డీఏలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.. - 2023 వేతన సవరణ అమలు చెయ్యాలి.**
**- నగరంలో ఉద్యోగుల భారీ ర్యాలీ**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2023 వేతన సవరణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని మరియు డి.ఎ.లపై ప్రభుత్వం దృష్టి సారేంచడం తోపాటు వేతన సవరణ కమిషనర్ను తక్షణమే నియమించాలని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ పేర్కొన్నారు.ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, విద్యాసాగర్, వెంకటరమణలు తొలిసారిగా రాజమహేంద్రవరం వచ్చిన సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు బుధవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటలకు స్థానిక శ్యామలా సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అప్సర థియేటర్, జాంపేట, నందంగనిరాజు జంక్షన్ మీదుగా వై.జంక్షన్‌కు చేరుకుంది. అనంతరం అక్కడి ఆనంరోటరీ హాలులో ఎన్జీవో సంఘ సమావేశంలో సాగర్ మాట్లాడుతూ రాజమండ్రి రీజన్‌కు సంబంధించిన జిల్లా అడక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈహడక్ కమిటీ నూతన కమిటీని నియమించనున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ఇప్పటి వరకు ఉద్యోగ సమస్యల దృష్టి సారించడం లేదు అని, నిర్మాత్మక పాత్రను పోషిస్తున్న ఉద్యోగులను విస్మరిస్తున్నారు, 4డిఎలు పెండింగ్ ఉన్నది ఒక్క డిఎ కూడా విడుదల చేయలేదు. పిఆర్‌సి కమిటీ వేయాలని కూడా చాలా తెలిపాం, కమిటీ వేయడానికి ముందుకు రావడం లేదు, పి ఆర్ సి,బకాయిలను, డి.ఎ, హెల్త్ కార్డ్స్ మీద వెంటనే చేసి విడుదల చెయ్యాలని అన్నారు. ఈకార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షుడు అనిల్,చటర్జీ,ప్రతాప్,సేవా ప్రవీణ్ కుమార్, మాధవరావు, ఆనందరావు, రాఘవరావు,రాజేష్ ,వెంకట్రావు,కుమార్, బి.జ్యోతి, రాజు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# జేకాం వేదికగా జీఎస్టీ సమావేశం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిత్యం 65మంది నగర వ్యాపార ప్రముఖులు ఒక బృందంగా ఏర్పడి - నిర్వహించే "జేసీస్ చాంబర్ ఆఫ్ కామర్స్" రాజమండ్రి టేబుల్ సమావేశంలో - ఇటీవల జరిగిన జీఎస్టీ సవరణలపై ఇవాళ ఉదయం లా హాస్పిన్ హెూటల్ నందు- అవగాహన సదస్సు ను చైర్మన్ మాటూరి సిద్దార్థ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన నగర సేల్స్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుధాకర్ బృందం - అనేక విషయాలపై వ్యాపారస్తులకి సలహా సూచనలతో పాటు - వారి నుండి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది. నిత్యావసరాల ధరల తగ్గింపు వలన ఒక కుటుంబ బడ్జెట్ తగిన విషయాలతో పాటు - కార్లు ఖరీదైన గృహోపకరణాలు గాడ్జెట్స్ వంటివి - ధనికుల చేతులపై జరిగే భారీ వ్యాపార లావాదేవీలలో కలిగిన లాభాలు పరస్పరం వివరాలు పంచుకున్నారు. కార్యక్రమంలో జిఎస్‌టి ఆఫీసర్ షరీఫ్ వారి బృందంతో పాటు - జేసీస్ బృందం డాక్టర్ మురళి, మద్ది నారాయణరావు, హితేష్ బాఫ్నా, సీతారామరాజు పాల్గొన్నారు.



### మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో
# జనయోదుడు జక్కంపూడి 14వ వర్ధంతి నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక 49వ వార్డు సుబ్బారావు నగర్‌లో వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో జన యోధుడు జక్కంపూడి రామ్మోహన్ రావు 14వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా జక్కంపూడి రామ్మోహనరావు చిత్ర పటానికి పూలమాలలతో వేసి నివాళులు తెలుపుతూ రామ్ జోగ్ మాట్లాడుతూ దళిత పేద, బడుగు, బలహీన వర్గాల కోసం జక్కంపూడి చేసిన సేవలను గుర్తు చేసినారు.కార్యక్రమం వార్డు ప్రెసిడెంట్ ఆశపు చిన సత్యనారాయణ,పితాని వెంకటేశ్వరరావు,వారా కృష్ణ,చెక్కా సుజాత, త్రిపురాల నాగేష్,పాకా సూర్య చంద్రబాబు, తోటకూర లక్ష్మి,దడాల బద్రి, ఆశపు త్రిమూర్తులు,వారా జోజి, త్రిపురాల జాన్, తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు

# ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు...






**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం కాకినాడ ఎస్పీ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, డీఎఫ్వో రామచంద్రరావు పూల బొకేలు ఇచ్చి, దుస్సు శాలువాలతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి కాకినాడ కలెక్టరేట్ లో ఉప్పాడ మత్స్యకార సోదరులతో మాటా -మంతి కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.










# ఆంధ్రా శబరిమలలో మహా కుంభాభిషేకం ప్రారంభం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రా శబరిమల శ్రీ స్వామి అయ్యప్ప స్వామి మహా క్షేత్రంలో మహా కుంభాభిషేకాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం పంచాయతీ శివారు సిద్దివారి పాలెంలోని ఆంధ్రా శబరిమల శ్రీ అయ్యప్పస్వామిగా ప్రసిద్ధి చెందిన ఆలయం ప్రాంగణంలో తొలి ఏకాదశి వేడుకలు సందర్భంగా భూపతి బిరుదాంకితులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి, ఆయన సతీమణి సత్యవతి దంపతులు ఇరువురూ తమ ముంజేతులకు కంకణములు ధరించుకుని పూజలో ఆసీనులై 1,008 కలశాలతో ఈ మహా కుంబాభిషేకాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి వారికి ఊరేగింపు, విఘ్నేశ్వర షపూజ, మండప ఆరాధనలు, పుణ్యాహ వాచనములు, అభిషేకములు, పూజలను వేద పండితులు నిర్వహించారు. ఇదే ఏకాదశి రోజున ఈ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి 59 వసంతాలు పూర్తి చేసుకుని నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో 60 వసంతంలోకి అడుగు పెడుతుండటం కూడా మరో విశేషం. అన్నవరం నుంచి 18 కి.మీ., శంఖవరం నుండి 9 కి.మీ. దూరంలో ఉన్న ఈ ఆలయంలో 10,11 వ తేదీల్లో కూడా 1,008 కలశాలతో మహాకుంభాభిషేకాన్ని, 11 తేదీన మహా శక్తివంతమైన కలశ మహాకుంభాభిషేకాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా శ్రీ సత్య శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలాగే 28 న సహస్ర బిల్వార్చన, 29 న లక్షబిల్వార్చన నిర్వహిస్తామని, 30 న అత్యంత అద్భుతమైన మహా కోటి బిల్వార్చన ప్రారంభించి, నవంబరు 18 వరకూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ నిత్యం కొనసాగిస్తామని, ఈ 18 రోజులు నిత్యం మహాకోటి బిల్లార్చన 18 రోజులు మెట్ల పూజ (పడి వెలుగించుట) నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. అయ్యప్ప దర్శనార్ధం వచ్చిన భక్తులు, అయ్యప్ప దీక్షా స్వాములు స్వయంగా పూజలో పాల్గోనే అవకాశాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అల్పాహారం, మధ్యాహ్నం అన్న ప్రసాద సదుపాయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ చక్కని శుభ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని స్వామి కృపా, కటాక్షాలను పొందాలని, మరిన్ని వివరాలకు 9550258507 వాట్సాప్ నెంబర్లో సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి గురువారం ఓ ప్రకటనలో భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీమేద హాస్పిటల్ ఆర్థిక సహకారంతో పీఎంపీలకు పోస్టల్ భీమా



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) నిడదవోలు డివిజన్ సభ్యులకు గురువారం నిడదవోలు ఆనంద్ ఇన్ ఫంక్షన్ హాల్లో రాజమండ్రికి చెందిన శ్రీ మేద హాస్పిటల్ ఆర్థిక సహకారంతో పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో కీలకమైన పీఎంపీలకు జీవిత భీమా ఏర్పాటు చేసిన డాక్టర్ పోతుల పవన్ కిషోర్ ను అభినందించారు.జిల్లా కార్యదర్శి పీ.దేవానందం మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే పీఎంపీ, ఆర్ఎంపీల జేఏసీ మహాసభకు సభ్యులు హాజరుకావాలని కోరారు.తొలుత జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో డాక్టర్ పవన్ కిషోర్ మాట్లాడుతూ శస్త్రచికిత్సలలో అధునాతన పద్దతులపై అవగాహన కల్పించారు.ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన పొందడం వలన ప్రజలకు మేలైన సేవలందించవచ్చని అన్నారు.డాక్టర్ ఆరతి చీకట్ల మాట్లాడుతూ ప్రసూతి కేసులలో, గర్భకోశ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.స్త్రీలు ఇబ్బంది పడే క్యాన్సర్ ల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీఎస్వీ ప్రసాద్, కార్యదర్శి పీవీవీ సత్యనారాయణ, కోశాధికారి పిడీ శంకరం, పండు సత్యనారాయణ, కిరణ్ కుమార్ వాసు, వీరబాబు సునీల్, సూరిబాబు సత్తిబాబు, గోవిందరాజు, శివ, రవి, కృష్ణ, బోస్, సూర్య కుమారి, నాగేంద్ర, సీతారాములు తో పాటు ఇతర సభ్యులు హాజరయ్యారు.


# అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన దుండగులను శిక్షించాలి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చిత్తూరు జిల్లా దేవళంపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాజమండ్రి అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ రాష్ట్ర ప్రతినిధులు మరియు సీనియర్ న్యాయవాదులు రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు గేటు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా దేవళంపేట లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అత్యంత దారుణంగా దహనం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. సీనియర్ న్యాయవాది చింతపర్తి రాంబాబు మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల ఆరాధ్య దైవం బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత హేయకరమన్నారు.తక్షణం హోం మంత్రి దేవళంపేట గ్రామాన్ని సందర్శించి అక్కడ శాంతి భద్రతలను పర్యవేక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యార్లగడ్డ అశోక్ కుమార్,బట్టు సునీల్ కుమార్, గేదెల మోహన వంశీ, సొసైటీ రాష్ట్ర సహ కార్యదర్శి బీర అరుణ్ కుమార్, సొసైటీ రాష్ట్ర ప్రతినిధులు వాకా రామ్మోహన్, సిరిపురం గిరీష్ కుమార్, వినుకొండ లక్ష్మీనారాయణ, ఏలూరు విజయ్ ప్రతాప్ కుమార్, ముప్పిడి సుదీర్ కుమార్ సిన్హా, వారు మోహన్ కుమార్,పూడి నవీన్ కుమార్, సిహెచ్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాలకు లయన్స్ ఉచిత కంటి పరీక్షా శిబిరం..

### పేదలకు కళ్ళజోళ్ళు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం నారాయణపురంలో గల వాంబే గృహాల వద్ద క్లబ్ ప్రెసిడెంట్ ఎంవిఎన్ కిరణ్ కుమార్ సారథ్యంలో లైన్స్ డిస్ట్రిక్ట్ ఐ హాస్పిటల్ జగ్గంపేట వారి సహకారం తో బుధవారం ఉచిత మెగా ఐ క్యాంప్ నిర్వహించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వజ్రపు కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్గంపేట కంటి ఆసుపత్రి ఏర్పాటులో లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్లు అందించిన సహకారంతో నేడు వేలాది మందికి కంటి పరీక్షలు చేయడమే కాక ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తూ సమాజానికి లయన్స్ సభ్యులు ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కంటి ఆసుపత్రి ఏర్పాటులో గ్రంధి వెంకటేశ్వరరావు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని ఆయన గుర్తు చేసుకుంటూ డాక్టర్ బాదం బాలకృష్ణతో పాటు మరికొందరినీ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ప్రస్తావించారు. బడుగు బలహీన వర్గాలు నివసించే వాంబే గృహ సముదాయంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించడం పట్ల లయన్స్ రాజమహేంద్రవరం క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు జోన్ చైర్ పర్సన్ గుప్త ప్రత్యేక పర్యవేక్షణలో కంటి పరీక్షలు నిర్వహించడం ఉచితంగా మందులను అందించడమే కాక అవగాహన కార్యక్రమాన్ని కూడా నిరంతరం నిర్వహిస్తూ పేదల కంటి భద్రత పట్ల లయన్స్ సభ్యులు విశేషమైన సేవలు చేస్తున్నారని ప్రశంసించారు గౌరవ అతిథులుగా గ్రంధి వెంకటేశ్వరరావు కొయ్యను కుమారి , జోన్ చైర్పర్సన్ ముద్దుల శ్రీరామ్ గుప్తా పాల్గొన్నారు. వాంబే గృహాల సముదాయం ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి సహకారంతో 250 మందిని పరిశీలించగా 20 కంటి ఆపరేషన్ లో మరియు 45 కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగినది. స్థానిక తెలుగుదేశం నాయకులు శ్రీ కడలి రామకృష్ణ మరియు జగదీష్ మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సప్తై కంపెనీ ప్రసాద్ సహకరించిరి. ప్రాజెక్ట్ చైర్ పర్సన్ గా క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మీ వసంతకుమారి వ్యవహరించారు. కళ్ళజోళ్ళను పసుమర్తి వెంకటేశ్వర్లు, కక్కిరాల బుచ్చిరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు క్లబ్ సభ్యులు మాధవరావు, సురేష్ కుమార్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

### పిహెచ్సీ వైద్యురాలు శైలజారాణి ఆధ్వర్యంలో

# సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం. శైలజారాణి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గుర్రాల జోత్స్న అధ్యక్షతన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టి తగ్గించడం వల్ల వస్తు సేవల ధరలు తగ్గి తద్వారా కలిగే లాభాలను ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి జోత్స్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యవసర మందుల మీద 12% నుండి కొన్ని మందులపై జీరో పర్సెంట్ కొన్ని మందులపై 5% తగ్గించడం జరిగిందని, తద్వారా అత్యవసర మందుల రేట్లు తగ్గుతాయని అదే విధంగా జీవిత బీమా ఆరోగ్య బీమా మీద 18% నుండి 0%కు తగ్గించడం జరిగిందని, ఇది ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. తదుపరి కూటమి ప్రజా నాయకులు జిఎస్టి మీద ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి గణేష్, కూటమి నాయకులు దాసరి సుబ్బారావు, కాంద్రు వీరన్న, దూలం కృష్ణ, ముళ్ళ సుబ్బారావు, మద్దాల కొండలరావు, ముచ్చర్ల చంటి, మెడికల్ షాప్ యజమానులు మద్దుల ప్రభాకర్, జయవరపు గంగరాజు, జీవిత బీమా ఏజెంట్ కటకం రమేష్, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఇలా ఉంటే పుష్కరాలు జరిగినట్టే..

### రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కూడా నియమించలేని పరిస్తితి

### డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.కె విశ్వేశ్వర్ రెడ్డి విమర్శ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి నగరపాలక సంస్థకు మేయర్, కార్పొరేటర్లు ఎలాగులేరని, గత కొన్ని నెలలుగా కమీషనర్‌ను కూడా నియమించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతి నిధులు ఉన్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.గురువారం స్థానిక ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో టీ.కే మాట్లాడుతూ తల్లీ, తండ్రి లేని అనాథ పిల్లగా కార్పొరేషన్‌ను తయారు చేసారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాలు జరుగుతాయని,1500 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసేస్తామని చెప్పిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రివర్ ఫ్రంట్ పేరుతో ఏదో చేద్దామని ఉత్సాహం చూపించారని ఆ తరువాత మంత్రివర్గం కమిటీ అనేసరికి ఆయన కూడా మిన్నకుండిపోయారని విమర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి కనీసం విసి, రిజిస్ట్రార్‌ను నియమించి అడ్మిషన్లు కూడా ప్రారంభించలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఇలా ఉంటే పుష్కరాలు జరిగినట్టేనని వ్యాఖ్యానించారు. అసలు ఎంపీ పురంధరేశ్వరిని ఎందుకు గెలిపించారో ప్రజలకే అర్థం కాని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పాత్రికేయ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సిఫార్సుతో సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన పజ్జూరి వి.ఎస్.ప్రకాశ రావుకు మంజూరైన రూ.75834/లు, ఏరుకొండ వెంకటలక్ష్మికి రూ.41,085/-ల సిఎంఆర్ఎఫ్ చెక్కులను రుడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి చేతులు మీదుగా అందజేశారు.

# ఘనంగా బౌద్ధ భిక్కుల సంఘానికి చీవార ధానం..



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక రాజమండ్రి, గోదావరి గట్టున దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మాణమవుతున్న పూలే అంబేద్కర్ భవనంలో తథాగత బుద్ధ విహార నిర్వాహకులు నయనాల కృష్ణారావు, సి.హెచ్ సుబ్బారావు, మర్రి బాబ్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన బౌద్ధ భిక్కుల సంఘానికి చీవార ధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూజ్య భంతే అనాలయో బుద్ధిని ప్రతిమకు జ్ఞానజ్యోతిని వెలిగించి, బౌద్ధానికి జీవం పోసిన మహనీయుల చిత్రపటాలకు ప్రజలచే పూలను సమర్పించడం ద్వారా త్రిశరణలు, పంచశీల పఠిస్తూ బుద్ధ వందనం ప్రారంభించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బంతేజీ మాట్లాడుతూ ద్యానంతో మనస్సుని అదుపులో ఉంచుకోవడం ద్వారా చెడు కోరికలను జయించవచ్చు నని,మానవునికి ప్రశాంతత చేకూర్చేది ధాన గుణమేనని, వారికి ఉన్న దానిలో కొంత అక్కర వున్నవారికి ధానం చేయడం అలవరుచు కోవాలని ఉపదేశించారు. విచ్చేసిన వారంతా భంతేజీ కి పళ్ళు, చీవార ధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు డిఎం ఆర్ శేఖర్, డాక్టర్ కె కె సంజీవరావు,ఐతాబత్తుల రామేశ్వరావు, పెయ్యల పావన ప్రసాద్, కడియాల గోపాలకృష్ణ, మార్గాని చంటిబాబు, అప్పారి జయప్రకాశ్, కొంకి రమేష్, పి.ఎఫ్ రవి, పితాని సత్యనారాయణ, డా.కుంచె వెంకట రమణ, టీచర్ మెహన్, కడలి వెంకట్రావు, లెక్చరర్ రమేష్, అరే గంగాభవాని,ఎల్ వి ప్రసాద్, టీ.బాబూ రాజేంద్రప్రసాద్, జంగం సుబ్బారావు, టీచర్ మేగేంద్ర, పి.అనంద్, మేకల లక్ష్మిపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై అత్యాచారం కేసులో ముద్దాయికి 10ఏళ్ల జైలుశిక్ష

## మహిళలపై జరిగే నేరాలలో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా ప్రత్యేక చొరవ చూపిన ఎస్పీ నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : వృద్ధురాలిపై అత్యాచారం కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. తూర్పుగోదావరి జిల్లా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2024 సెప్టెంబర్ 13వ తేదీ రాత్రి కోరుకొండ మండలం, గుమ్మలూరు గ్రామానికి చెందిన జుత్తుకు నాగార్జున, రాజమండ్రి రూరల్ హుకుంపేట పంచాయతీ పరిధిలో నివసిస్తున్న 80 సంవత్సరాల వయసు గల వృద్ధురాలు కరుణ్ వరాహ లక్ష్మి పై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కాశీ విశ్వనాథం దర్యాప్తు చేసి 19/9/24 న ముద్దాయినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు ను రాజమహేంద్రవరం 5వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వై.బెన్నయ్య నాయుడు విచారణ చేసి నేరం రుజువు కావడంతో ముద్దాయి కి 10 సం. జైల్ శిక్ష 5 వేల రూపాయలు జరిమానా విధించారు.ఈ కేసును పి. కాశీ విశ్వనాథం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొమ్మూరు పోలీస్ స్టేషన్ వారు క్రైమ్ నెంబర్ 321/24 యు/ఎస్ 64(1) బి ఎం ఎస్ గా నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కోర్టు హెడ్ కానిస్టేబుల్ హెచ్ సి 504 విశ్వేశ్వరరావు సాక్షులను సకాలంలో కోర్ట్‌లో హాజరు పరచగా అడిషనల్ పిపి కె.రాధాకృష్ణ రాజు కోర్ట్‌లో బలమైన వాదనలు వినిపించారు.కేసులో ముద్దాయికి శిక్ష పడడంలో కృషిచేసిన బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించినారు. నిందితున్ని సెంట్రల్ జైలుకు తరలించారు.

# బీఎస్పీని నగర, గ్రామాల్లో బలోపేతం చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సంపత్ రావు

- బహుజనుల అశాజ్యోతి స్వర్గీయ కాన్షిరామ్ 19 వర్ధంతి సభలో ఘన నివాళి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ పందొమ్మిదో వర్ధంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ ఆధ్వర్యం లో స్థానిక అంబేద్కర్ భవన్లో వర్ధంతి సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సంపత్ రావు, బహుజన్ వాది డాక్టర్ వెంకటరమణ,బీఎస్పీ జిల్లా ఇంచార్జి సత్యానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిర్రారాజు, జిల్లా సెక్రటరీ నక్కా వెంకట రత్నరాజు,జిల్లా అడ్వైజర్ ఆనంద్ మాస్టర్,కొండపల్లి సూరిబాబు,కొత్తపల్లి శేఖర్, అబ్బులు,నెల్లి కళ్యాణ్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్, పూలే చిత్రపటాలకు దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు గెడ్డం సంపదరావు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీని నగర,గ్రామాల్లో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో స్థానికంగా పార్టీ బలోపేతం చేయాలని వార్డు స్థాయి ఇంచార్జిలను నియమించి పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని జిల్లా నాయకత్వానికి సూచించారు. మరో ముఖ్య అతిథి వెంకట రమణ మాట్లాడుతూ బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ బడుగులను రాజకీయంగా ఉన్నత స్థాయిలోకి తీసుకురావాలనే ఆకాంక్షతో బహుజన సమాజ్ పార్టీని నిర్మాణం చేయడం జరిగిందని, పూలే, సావిత్రీ భాయి పూలే బడుగులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్లాలని ఆకాక్షించారన్నారు. తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 15నుండి ప్రతీ గ్రామంలో పల్లె పల్లెకు బీఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. పార్టీ ను అట్టడుగు స్థాయినుండి బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలియచేశారు. బహుజనులు రాజ్యాధికారం సాధించే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొంకి రమేష్,మోర్త మెహన్, ధర్మరాజు,ఎలిపే వెంకట్రావు,బద్ద జాన్,దమ్మ కృష్ణ, పల్లవి, నాయకులు, మహిళలు,యువత పాల్గొన్నారు.

# కాట్రేనికోన మండల ప్రభుత్వ వైద్యశాల వద్ద జీఎస్టీ అవగాహన సదస్సు



కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక మండలం ప్రభుత్వ వైద్యశాల వద్ద జన ఔషధములపై జిఎస్టి తగ్గించడం పట్ల గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ శ్రావ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శేషుబాబు జీఎస్టీ అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ట్రెజరర్ గంధి నానాజీ మాట్లాడుతూ జిఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ పేద ప్రజలకు మందులపై తగ్గించిన జీఎస్టీ వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఇకపై ఆరోగ్య సంరక్షణ సులభతరం అని సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అని ఆయన అన్నారు అనేక రకములైన వస్తువులపై జిఎస్టి తగ్గించడం జరిగిందని ఈ జీఎస్టీ తగ్గించడం వలన ప్రజలపై భారం తగ్గటమే కాకుండా వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు అలాగే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావ్య... శేషుబాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, రమణమ్మ హెల్త్ సూపర్‌వైజర్, రమాలీ మోహన్ హెల్త్ సూపర్‌వైజర్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలులో

# రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలి : కలెక్టర్ మహేష్



అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ : ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ పారదర్శకంగా చేపడుతూ రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికా రులు ఆదేశించారు. గురు వారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోలు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, దివ్యాంగులు ఆరోగ్య పింఛన్ల పునర్విచారణ సదరన్ సర్టిఫికెట్లు జారీ ఇత్యాది అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ-ఔషధిలో 100% ఔష ధాల ప్రవేశాన్ని వైద్యులు పర్యవేక్షించాలని సూచిం చారు.ఇండెంట్ చేయబడిన స్టాక్ మరియు వినియోగిం చబడిన స్టాక్‌ను ప్రతిరోజూ ఈ-ఔషధిలో నవీకరించాల న్నారు అన్ని పిహెచ్‌సిలకు సంబంధించిన ఈ-ఔషధి పోర్టల్‌ను నిశితంగా డిఎం అండ్ హెచ్వోలు పర్యవే క్షించాలన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేటాయించిన బడ్జెట్ ను అన్ని అంశాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అఖిల మూల్యాంకను స్పెషలిస్ట్ వైద్యులచే పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులను గుర్తిం చాలన్నారు డిఆర్డిఏ పీడీలు డి ఎం అండ్ హెచ్ ఓ లు పునఃమూల్యాంకన షెడ్యూల్‌ను సిద్ధం చేయాలనీ మరియు తేదీలను ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా వారి లాగిన్‌లో కేటాయించిన తేదీల ప్రకారం నోటీసులను రూపొందించాలన్నారు. సచివాలయ సిబ్బంది సంబంధిత పెన్షనర్లకు నోటీసులను అందజేయాలన్నారు. ఆసుపత్రులలో కుర్చీలు, తాగునీరు వంటి లాజిస్టిక్ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. కొత్త స్మార్ట్ రైస్ కార్డులపంపిణీ పూర్తి చేయాలన్నారు ముందు అన్ని ఆర్ఎస్‌కెలు మరియు రైస్ మిల్లుల స్వీయ-ప్రకటన మరియు తనిఖీలను పూర్తి పూర్తి చేయాలన్నారురైతు డేటా సంసిద్ధం చేసిఅన్ని ఆర్ఎస్‌కెలలో 100% ఇ-పంట రిజిస్ట్రేషన్ మరియు రైతు ఇ-కెవైసి ఉండేలా చూసుకోవాలన్నారు. పీపీసీలను మిల్లులకు మరియు మిల్లులను బఫర్ గోడౌన్లకు ట్యాగ్ చేయాలన్నారు. తేమ మీటర్లను ప్రామాణి కరించాలని రీడింగ్‌లలో ఏకరూపతను నిర్ధారిం చడానికి అన్ని రైస్ మిల్లులలో ఒకే బ్రాండ్/బ్రాండ్ తేమ మీటర్లను ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలను ముందుగానే తెరుస్తూ సేకరణ ప్రారం భానికి కనీసం 10 రోజుల ముందు అన్ని సేకరణ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా ఆర్ఎస్‌కె/గ్రామ స్థాయిలో కొనుగోలు కేంద్రాలులో గిట్టుబాటు ధరల వివరాలను విస్తృతంగా ప్రచారం గావించాలన్నారు. ప్రభుత్వం సూచించిన సరసమైన సగటు నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గోనెసంచెలను ధాన్యం పట్టుబడికై అవసరమైన సమీకరిం చుకొని సిద్ధపరచాలన్నారు. సకాలంలో వరిని సంచులలో వేయడానికి మరియు లోడింగ్ చేయడానికి తగినంత కార్మికులను నియమించుకోవాలన్నారు. రైస్ మిల్లులకు ధాన్యం రవాణా కోసం జిపిఎస్ తో కూడిన ట్రక్కులను నమో దు చేస్తూ రవాణా కు సిద్ధపరచాలన్నారు. జిపిఎస్ ఆధారిత రవాణా పారదర్శకత కోసం రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు అంతా జిపిఎస్ అమర్చిన వాహనాల ద్వారా జరిగేలా చూడాలన్నారు. ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ ప్రాసెసింగ్ సమగ్రంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజరు పి.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫ రాల అధికారి ఏ.ఉదయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డిఆర్‌డిఏ పి డి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష (జెఏసీ) దీక్షకు సంఘీభావం



రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లా కలపాలని సంఘీభావ దీక్షను గురువారం రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష (జెఏసీ) గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్, విద్యాసంస్థలు అధినేత జి.వీరావు, రాష్ట్ర సర్పంచ్ సంఘాల గౌరవ అధ్యక్షులు పడాల రాము, అఖిల పక్ష జెఏసీ ఉద్దేశించి మాట్లాడి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ దీక్షలో రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష (జెఏసీ) కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాధంశెట్టి శ్రీధర్,సీపీఐ పట్టణ నాయకులు పి.రాము, రామచంద్రపురం ఛాంబర్స్ అఫ్ కామర్స్ పసుపులేటి సత్తిబాబు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బలరాం,జనసేన పార్టీ సీనియర్ అంకం శ్రీను, కృతివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు మాస్టర్, డైరెక్టర్ మార్ని సుబ్బారావు,సీపీఐ పట్టణ నాయకులు శారద తదితరులు దీక్షలో కూర్చున్నారు.వారు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని గత రెండు నెలల నుండి భారీ ఎత్తున ప్రజలు కదిలి పోరాటం చేస్తున్నారని.ఈ అఖిల పక్ష (జెఏసీ) ఉద్యమంలో కీలకంగా కూటమి ప్రభుత్వం నాయకులు కూడా ఉన్నారని. రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ను ఈ నియోజకవర్గ సమస్య మీద రెండు సార్లు కలవడం జరిగిందని, తర్వాత ఉప సంఘం కన్వీనర్ అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలనే డిమాండ్ మీద మంత్రి సుభాష్ మౌనాన్ని విడిచి ఎప్పుడు విలీనం చేస్తారో మీడియా ముఖంగా తెలియపర్చాలని వారు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు,2025 డిసెంబర్ 31 చివర కల్లా జనాభా లెక్కలు లో భాగంగా నియోజక వర్గాల విభజన, కొత్త జిల్లాలు ఏర్పాటు పూర్తి చేయాలని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు గత ప్రభుత్వం అస్తవ్యస్తం గా జిల్లాలు,నియోజక వర్గాలు విభజన చేసిందని.మేము ప్రజాస్వామిక బద్దంగా విభజన చేస్తామని చెప్పారు అన్నారు. రామచంద్రపురం నియోజక ప్రజలను ఉపయోగించుకుని గతం నుండి ఐదు,ఆరు సార్లు ఎమ్మెల్యే పదవులు పొంది, ఎం.పీలుగా,ఎమ్మెల్సీ ఎన్నికై తమ వారసులకు పదవులు కట్టబెట్టి కొనసాగిస్తున్నారని. కాకినాడ జిల్లాలో కలపాలనే డిమాండ్ న్యాయమైందని నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష మేరకు ఈ రాజకీయ వారసులు ముందుకు వచ్చి అఖిల పక్ష (జెఏసి) కి మద్దతు తెలపాలని అన్నారు.లేని పక్షంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. అందులో భాగంగా రామచంద్రపురం చాంబర్స్ అఫ్ కామర్స్ ఒకరోజు పట్టణ బంద్ పిలుపు యిచ్చిందని,తేది నిర్ణయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు వి.భీమ శంకరం,చింతా రాజా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధు,దళిత సీనియర్ న్యాయవాది గాలింకి చిట్టిబాబు, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు మందపల్లి చిట్టిబాబు, పీ.డీ.ఎస్.యూ నాయకులు కె.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో

# బాణాసంచా మృతదేహాల పరిశీలన

## మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణాసంచా కేంద్రంలో జరిగిన అగ్ని పమాదంలో మృతి చెందిన వారి పార్థివ దేహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు.బాణా సంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరు పోవడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణాసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించామన్నారు. బాణాసంచా తయారీకి సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ఈ ప్రమాదం జరగడం,ఈ ప్రమాదంలో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాణాసంచా తయారీ కేంద్రం తమ శాఖ పరిధిలోనికి రాకపోనప్పటికి మృతుల కుటుంబాలకు ఎస్‌డిఆర్‌ఎఫ్, ఇన్సూరెన్స్, చంద్రన్న భీమా తదితర పథకాలతో ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. దీపావళి సందర్భంగా బాణాసంచా తయారీ కేంద్రాల యజమానులు అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు,విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. మంత్రి సుభాష్ వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్,పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పురస్కార గ్రహీతలను

# అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

## వచ్చే ఏడాది మరిన్ని పురస్కారాలు అందుకోవాలి : కొత్తపేట ఎమ్మెల్యే బండారు



రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు, మంచి ఆహారం ఎంత అవసరమో, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ స్వచ్ఛ పంచాయతీగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, కె.ఎస్ కృష్ణమాచార్యులు,రావులపాలెం డిపో మేనేజర్ వై వి వి ఎమ్ కుమార్ ను జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఎంపీడీవో నరేష్ కుమార్,కొత్తపేట సీహెచ్సీ డా. జి దుర్గాప్రసాద్,గోపాలపురం గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ డా.అలుగుల రవి రాజశేఖర్, అవంతి ఫ్రోజన్ ఫుడ్స్ తరపున చిదంబరం, ఈతకోట ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ నుంచి భారతీకుమార్, మడికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సుహాసినీరాణి,ఆలమూరు జీహెచ్ఎస్ బి.అప్పాజీ,జొన్నాడ అంగన్వాడీ కార్యకర్త గెద్దాడ ఆదిలక్ష్మి, ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 596 మార్కులు సాధించిన కలవచర్లకు చెందిన విద్యార్థి పి మోహనకృష్ణ, విద్యార్థి సోదరి 590 మార్కులు సాధించిన కావ్యశ్రీ దుర్గలను ఘనంగా సత్కరించారు. స్వచ్ఛ పురస్కారాలను అందుకున్నవారిని మిగిలినవారు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది నియోజకవర్గం నుంచి మరిన్ని పురస్కారాలు సాధించాలని అన్నారు.స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామపంచాయతీ మొదలుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),గుత్తుల రాంబాబు,కేతా శ్రీను,ఈదాల సత్యనారాయణ మూర్తి,కొప్పిశెట్టి ప్రసాద్,గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష్ణంరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

**హాస్టల్ విద్యార్థుల విద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**పేద విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దండి**

**హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



విజయవాడ

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నామని, విద్యార్థుల సంక్షేమ, విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, గురుకుల వసతి గృహాల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గురువారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రం సమావేశ మందిరం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 26 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలు, 2 మైనార్టీ సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. వసతి గృహ విద్యార్థుల భవిష్యత్ సంక్షేమ అధికారులపై ఉందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యసించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు.. సంక్షేమ వసతి గృహ నిర్వహణ విద్యార్థుల ఇబ్బందులు స్వయంగా తెలిసిన వాడినన్నారు. తాను ఉన్న హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్‌పట్ల అత్యంత శ్రద్ధ కనపరిచేవారని విద్యతో పాటు ఆరోగ్యం క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని ఎప్పటికి తన మనసులో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. సంక్షేమ వసతి గృహ అధికారులు గురుతర భాధ్యతను గుర్తెరిగి మరింత భాధ్యతాయుతమైన సేవలందిస్తూ ఆశించిన ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వానికి పిల్లల విద్య ఆరోగ్యమే ముఖ్యమని ప్రత్యేక అధికారులు వారానికి ఒక రోజు హాస్టల్స్‌ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చలార్చిన నీటీని వినియోగించాలన్నారు. హస్టల్స్‌కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హస్టల్ నందు ఆహారాన్ని తనిఖీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేక అధికారులు వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థికి కేర్ షీట్‌ను నిర్వహించాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలని ప్రతి వసతి గృహంలోను ఎటిఎం కిచెన్ గార్డెన్‌ను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టు ద్వారా మొక్కలు నాటి సంరక్షించే భాద్యతను అప్పగించాలన్నారు. వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని.. ఆలసత్వం వహిస్తే సహించబోనన్నారు. విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి హాస్టల్స్ నిర్వహణలో మంచి ఫలితాలను సాధించే అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తానని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ అధికారి ఎం. రమదేవి, మైనార్టి సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, గురుకుల విద్యాలయ సంక్షేమ అధికారి ఏ.మురళీకృష్ణ, వెనకబడిన సంక్షేమ అధికారి కె. లక్ష్మీదేవి, సహాయ సంక్షేమ అధికారులు వి. గణేష్, టి. గాయత్రి, ఎం.ఇజ్రాయిల్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# ఉన్నత విద్యలోనూ ఏఐ

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యా ర్థులకు అనుమతిస్తున్నట్లు ఈవై–పార్థనాన్–ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు బోధన, పరిపా లనలో ఏఐను ఎలా స్వీకరిస్తున్నాయో వివరించింది. 40 శాతం ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%–%ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్‌ను ఉపయోగిస్తుండగా 39 శాతం సంస్థలు అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిస్తున్నాయి. అలాగే 38 శాతం కాలేజీలు ఆటోమేటెడ్ గ్రేడింగ్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాయని అధ్యయనం తెలిపింది. అయితే ప్రభుత్వాల విధివిధానాల మార్గనిర్దేశంలో ఏఐ వినియోగం జరగాలని నివేదిక సూచించింది.

**అన్ని విభాగాలలో ఏఐ..**

ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చు కోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునా తన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

**శిక్షణ, మౌలిక వసతులకు..**

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవా ల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%–%ఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.

# ఆసక్తికరం... బీహారీయం

పాట్నా : ఈ సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నంగా ఉండబోతున్నాయి. కొత్త పరిణామా లు చోటు చేసుకుంటున్నాయి. చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) తిరిగి ఎన్డీఏ శిబిరంలోకి చేరడం, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జాన్ సురాజ్ ఎన్నికల అరంగేట్రం చేయడం, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లీస్ ప్రభావం మొత్తం ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశంతో మరో అనిశ్చితి కనిపిస్తుంది. ఇక, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది..! బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండి కూటమి కసరత్తును వేగవంతం చేశాయి. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఆర్జేడీ 55 సీట్లను ఆఫర్ చేసింది.బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. సీట్ల పొత్తుపై ఎన్డీఏ, ఇండి కూటమి నేతలు చర్చలు ప్రారంభించారు. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనతో జేడీయూ, బీజేపీ ఉన్నట్టు తెలుస్తోంది. 205 సీట్లలో రెండు పార్టీలు పోటీ చేయాలని నిర్ణయించాయి. మిత్రపక్షాలకు 38 సీట్లు ఇచ్చేందుకు సిద్దమయ్యాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఒఎఖ తమకు 40 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే బీజేపీ నేతలు మాత్రం 25 సీట్లు ఆఫర్ చేశారు. అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్‌కు నచ్చచెప్పడానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేస్తే తాము అన్ని సీట్లలో గెలిచామని, దీని ఆధారంగా తమకు సీట్లు కేటాయించాలని చిరాగ పాశ్వాన్ పట్టుబడుతున్నారు.మాకు ఎలాంటి అసంతృప్తి లేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేస్తామని పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. సీట్ల పొత్తుపై సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. చర్చల్లో చిరాగ్ పాశ్వాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 100 శాతం స్ట్రయిక్ రేటు ఉందని, యువ నాయకత్వం ఉంది. మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఒఎఖ ఎంపీ శాంభవి చౌదరి అన్నారు. ఎన్డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీలు ఉన్నాయి. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు బీజేపీ రెడీగా ఉంది. ఇండి కూటమిలో కూడా సీట్ల పొత్తుపై చర్చలు కొనసాగుతున్నాయి. 150 సీట్లు కావాలని ఆర్జేడీ నేతలు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్‌కు 55 సీట్లు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. మిగతా సీట్లను మిత్రపక్షాలకు ఇచ్చేందుకు సంసిద్దత వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశం తరువాత పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ తాను కొత్తగా స్థాపించిన జాన్ సురాజ్ రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 9న ప్రకటిస్తామని కిషోర్ సోమవారం తెలిపారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రశాంత్ కిషోర్ ప్రకటిం చారు. అయితే, తాను పోటీ చేసే నియోజకవర్గం పేరును ఆయన వెల్లడించలేదు. ఎన్డీయే లేదా ఇండియా బ్లాక్‌కు ఓటు వేయని 28 శాతం ఓటర్ల జన్ సురాజ్ పార్టీకి వస్తాయని కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.2020 నాటి విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే బీహార్ ఎన్నికలకు సీమాంచల్ నుండి తన పార్టీ ప్రచారాన్ని ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. కిషన్‌గంజ్, కతిహార్, అరారియా, పూర్ణియా అనే నాలుగు జిల్లాలను కలిగి ఉన్న సీమాంచల్ ప్రాంతంలో అడుగుపెడుతోంది. 2020 బీహార్ ఎన్నికల్లో, ంఎఓఎఓ నాలుగు సీమాంచల్ జిల్లాల్లోని 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వాటిలో ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2022లో, మజ్లీస్ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఖీఏఆకి ఫిరాయించారు.నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బీహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులగణన, నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగబోతున్నాయి.243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో 121 స్థానాలకు నవంబర్ 6న ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 122 నియోజకవర్గాలకు నవంబర్ 11న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార ఎన్డీఏకు 138 మంది సభ్యులు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 103 మంది సభ్యులు ఉన్నారు.

## డిజిటల్ ఐడీ దిశగా యూకే

ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ డేటాబేస్ విప్లవంగా మన 'ఆధార్' గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. అందుకే యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కూడా దీనిపై ఆసక్తి పెంచుకున్నారు. తమ దేశంలో ప్రవేశపెట్టబోయే డిజిటల్ ఐడీ వ్యవస్థ కోసం మన 'ఆధార్‌ను అధ్యయనం చేస్తున్నారు. ఇందుకోసం ఆధార్ రూపకర్త నందన్ నీలేకనితోనూ సమావేశమయ్యారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. బుధవారం ముంబయి చేరుకున్న ఆయన.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనితో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని స్టార్మర్ అధికార ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు. అయితే, ఇన్ఫోసిస్‌తో వాణిజ్య ఒప్పందం కోసం ఈ భేటీ జరగలేదని స్పష్టం చేశారు. ఆధార్ వ్యవస్థ పనితీరు, ఇతర వివరాల గురించి తెలుసుకునేందుకు నీలేకనితో సమావేశమైనట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి తమ డిజిటల్ ఐడీ ప్రణాళికల్లో బయోమెట్రిక్ డేటా అంశం లేదని తెలిపారు. అక్రమ వలసదారులను అరికట్టేందుకు యూకేలో డిజిటల్ ఐడీలను ప్రవేశపెట్టనున్నట్లు గత నెల స్టార్మర్ వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్‌లో ఉండే ఈ డిజిటల్ ఐడీ సాయంతో యూకే పౌరులు ఆరోగ్య సంరక్షణ, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సేవలను సులభంగా పొందొచ్చని తెలిపారు. ఒకవేళ ఈ డిజిటల్ ఐడీ కార్డు లేకపోతే యూకేలో పని చేసేందుకు అర్హత లేనట్లేనని వెల్లడించారు. మరోవైపు భారత్ పర్యటనకు వచ్చే ముందు కూడా స్టార్మర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "భారత్‌లో ఆధార్ ఐడీ వ్యవస్థ భారీ విజయం సాధించింది. అందుకే మా పర్యటనలో దీన్నీ అజెండాగా పెట్టుకున్నాం. నా సమావేశాల్లో ఆధార్‌కు సంబంధించి కూడా ఓ భేటీ ఉంటుంది" అని తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నుంచి బ్రిటన్‌లో గుర్తింపు కార్డులు తప్పనిసరి కాదంటూ నిర్ణయం తీసుకున్నారు. వాటి వల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతుందని, ప్రైవేటు సమాచారం ప్రమాదంలో పడుతుందని పౌర హక్కుల కార్యకర్తలు ఆరోపించడంతో నాడు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత టోనీ బ్లెయర్ ప్రధానిగా ఉన్న సమయంలో బయోమెట్రిక్ ఆధారిత ఐడీకార్డులను తీసుకొచ్చేందుకు ప్రయత్నించినా.. విపక్షాలు, ప్రజల నుంచి వ్యతిరేక రావడంతో ఆ ఆలోచనను విరమించుకున్నారు. ఇప్పుడు వలసల కట్టడిపై చర్యలు చేపట్టిన కీర్ స్టార్మర్ ప్రభుత్వం 'డిజిటల్ ఐడీ' ప్రణాళికలు మొదలుపెట్టింది. ఇక, భారత ప్రభుత్వం 2009 జూన్ 25న భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ)ని ఏర్పాటుచేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకనీని క్యాబినెట్ మంత్రి హోదాతో దానికి ఛైర్మన్‌గా నియమించింది. 2010 సెప్టెంబర్ 29న మహారాష్ట్రలోని ఒక గ్రామంలో తొలి ఆధార్ కార్డు జారీచేశారు. అది మొదలు గత పదిహేనేళ్లలో 143 కోట్ల మందికి ఆధార్ నంబర్లను అందించారు.

## కొలిక్కొచ్చిన ఎన్డీయే కూటమి సీట్ల పంపకం

త్వరలో బిహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. అక్టోబర్ 13న ఎన్డీయే పార్టీలు అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకం విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ఎన్డీయే వర్గాలు తెలిపాయి. బీజేపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి సీట్ల పంపిణీ బాధ్యతను ఎన్డీయే పక్షాలు జేడీ(యూ)కు అప్పగించాయి. చిరాగ్ పాస్వాన్, జితన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహాతో చర్చలు జరిపే బాధ్యతను కూడా జేడీయూ తీసుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూల వాతావరణంలో జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లను బీజేపీ దాదాపుగా పూర్తి చేసింది. అక్టోబర్ 12న పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా సమావేశం కానుంది. ప్రతి నియోజక వర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. వీటిపై ఢిల్లీలో చర్చ అనంతరం తుది అభ్యర్థులతో కూడిన జాబితాను ఖరారు చేస్తారు. తొలుత ఢిల్లీలో అక్టోబర్ 11న రాష్ట్రానికి చెందిన పార్టీ కోర్ గ్రూప్ సమావేశం జరుగుతుంది. ఆ మరుసటి రోజు పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

## మర్చంట్ బ్యాంకర్‌గా పీఈఎస్బీకి సెబీ ఆమోదం

హైదరాబాద్

ప్రముఖ కార్పొరేట్ బ్రోకింగ్ హౌస్ పూణే ఈ–స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్, కంపెనీ మర్చంట్ బ్యాంకర్‌గా వ్యవహరించడానికి సెబీ ఆమోదం పొందింది. ఈ కంపెనీ ఇప్పుడు సెబీ రిజిస్టర్డ్ మర్చంట్ బ్యాంకర్, ఇది రిజిస్ట్రేషన్ నంబర్ ఐఎన్ఎం000013323 కలిగి ఉంది. ఇటీవల, కంపెనీ బోర్డు వివిధ ప్రమోటర్, నాన్ ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన 20 లక్షల కన్వర్టిబుల్ వారెంట్ల కేటాయింపును ఆమోదించినట్లు ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 25 (కాన్స్)తో ముగిసిన పూర్తి సంవత్సరానికి, కంపెనీ మొత్తం ఆదాయం రూ. 7664.38 లక్షలుగా నివేదించింది. 2007లో స్థాపించబడిన పూణే ఈ–స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ అనేది క్లయింట్లు వారి పెట్టుబడి లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి అంకితమైన కార్పొరేట్ బ్రోకింగ్ హౌస్. అత్యాధునిక సాంకేతికత, సమగ్ర మార్కెట్ పరిశోధన, అత్యాధునిక విశ్లేషణాత్మక వ్యవస్థలను ఉపయోగించి, కంపెనీ తన క్లయింట్ల విభిన్న అవసరాలు, ఆకాంక్షలను తీర్చడానికి తగిన పరిష్కారాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ నిపుణుల బృందం క్లయింట్‌లతో సన్నిహితంగా సహకరిస్తుంది. వారి వ్యక్తిగత అవసరాలు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ వ్యక్తిగతీకరించిన విధానాన్ని సమగ్ర మార్కెట్ విశ్లేషణతో కలపడం ద్వారా, పూణే ఈ–స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలను నిర్మించడానికి బలమైన సిఫార్సులు, సూచనలను అందిస్తుంది.

## భారత్‌కు తాలిబాన్ మంత్రి

న్యూఢిల్లీ

ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ గురువారం భారత్ చేరుకున్నారు. ఆమిర్ ఖాన్ అధికారికంగా భారత్‌లో జరుపుతున్న తొలి పర్యటన ఇది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు వారం రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్న ముత్తఖీని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఘనంగా స్వాగతించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల దౌత్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరగనున్నాయని తెలిపింది. ఈ పర్యటనలో ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను కలుసుకోనున్నారు. ఈ పర్యటన ఇంతకుముందే జరగాల్సి ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) విధించిన ప్రయాణ నిషేధం నుంచి ఆమిర్ ఖాన్ ముత్తఖీకి మినహాయింపు లభించకపోవడంతో వాయిదా పడింది. ఇటీవలే యూఎన్ఎస్సీ కమిటీ ముత్తఖీ ప్రయాణానికి ప్రత్యేక మినహాయింపు మంజూరు చేసింది.


# బిజినెస్ వాయిస్

## ఈ ఏడాది కొత్తగా 500 సర్వీస్ వర్క్‌షాప్‌ల ఏర్పాటు




దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతీ సుజుకి భారీగా సర్వీస్ వర్క్‌షాప్‌లను విస్తరించాలని నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 500 సర్వీస్ వర్క్‌షాప్‌లను ప్రారంభిస్తామని తెలిపింది. మారుతీ సుజుకి తన 5,000వ అరీనా సర్వీస్ టచ్‌పాయింట్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ ప్రకటన చేసింది. భవిష్యత్తులో కూడా మా నెట్‌వర్క్‌ను నిరంతరం విస్తరించాలనే ప్రణాళిక ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అరీనా, నెక్సా ఛానెళ్ల క్రింద 460 సర్వీస్ టచ్‌పాయింట్‌లను ప్రారంభించాము. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మా నెట్‌వర్క్‌కు మొత్తం 500 సర్వీస్ వర్క్‌షాప్‌లను యాడ్ చేయాలని భావిస్తున్నామని మారుతీ సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి టకేయుచి వెల్లడించారు. కొత్త టచ్‌పాయింట్‌లు అందుబాటులోకి రావడం ద్వారా కంపెనీ సర్వీస్ నెట్‌వర్క్ ఇప్పుడు 5,640కు పెరుగుతాయి. ఇవి దేశవ్యాప్తంగా 2,818 నగరాలను కవర్ చేస్తాయని కంపెనీ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం 2.7 కోట్లకు పైగా వాహనాలకు సర్వీస్ అందించిందని, ఒక ఆర్థిక సంవత్సరాంలో ఇప్పటివరకు ఇదే అత్యధికమని మారుతీ సుజుకి వెల్లడించింది.

## ఏఐ ద్వారా స్కామ్‌లకు అడ్డుకట్ట



దేశీయ ప్రైవేట్ రంగ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా స్పామ్, స్కామ్ కాల్స్, మోసపూరిత మేసేజ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారులను స్కామ్‌ల నుంచి రక్షించేందుకు 'వీఐ ప్రొటెక్ట్' పేరుతో సరికొత్త ఏఐ-ఆధారిత సొల్యూషన్‌ను ప్రారంభించింది. ఇందులో ఏఐ ఆధారిత వాయిస్ స్పామ్ డిటెక్షన్ సిస్టమ్, సైబర్ డిఫెన్స్ అండ్ ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ అనే రెండు కీలకమైన పరిష్కారాలు ఉన్నాయి. ఇవి వినియోగదారులకు రియల్-టైమ్‌లో రక్షణ అందిస్తాయి. అంతేకాకుండా వీఐ నెట్‌వర్క్, వ్యాపార కార్యకలాపాలను సైబర్ దాడుల నుంచి రక్షిస్తుంది.వీఐ వాయిస్ స్పామ్ డిటెక్షన్ వ్యవస్థ కస్టమర్ల ఫీడ్‌బ్యాక్, వెబ్ క్రాలర్, ఏఐ మోడళ్లను ఉపయోగించి స్కామ్, స్పామ్ కాల్స్‌ను గుర్తిస్తుంది. ఏవైనా అనుమానాస్పద నంబర్ నుంచి కాల్ వచ్చిన సమయంలో స్క్రీన్‌పై సస్పెక్టెడ్ స్పామ్ వార్నింగ్ కనిపిస్తుంది. ఈ ఫీచర్ పూర్తిగా వీఐ నెట్‌వర్క్ పరిధిలో ఉంటుంది. ఇది మోసపూరిత మెసేజ్‌లను కూడా గుర్తిస్తుంది. అంతర్జాతీయ కాల్స్ కోసం ఇంటర్నేషనల్ కాలింగ్ అని డిస్‌ప్లే చూపిస్తుంది. దీనివల్ల అంతర్జాతీయ నంబర్ల నుంచి జరిగే మోసాలను గుర్తించవచ్చు. ఇక, సైబర్ డిఫెన్స్ అండ్ ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ఏజెంటిక్, జనరేటివ్ ఏఐ మోడల్స్‌ను ఉపయోగించి సైబర్ మోసాలు, బెదిరింపులను గుర్తించి, నిలువరిస్తుంది.

# వారికి నిమిషాల్లోనే రూ.5 కోట్ల వరకు లోన్




భారత్‌లోని డిజిటలీకరణ అనేది ఆర్థిక రంగం రూపు రేఖలను మార్చేసిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు. దీంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లోన్స్ అందుతున్నాయని గుర్తు చేశారు. డిజిటల్ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చిన క్రమంలో 25 నిమిషాల్లోనే ఎస్ఎంఈలకు రూ.5 కోట్ల వరకు రుణాల జారీకి ఆమోదం లభిస్తోందని తెలిపారు. ఇది గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ మేరకు ముంబైలో జరుగుతోన్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎస్‌బీఐ తీసుకుంటున్న నిర్ణయాలను వెల్లడించారు. డిజిటలీకరణ కారణంగా ఇన్సూరెన్స్ వంటి ఫైనాన్షియల్ ఉత్పత్తుల వినియగోం భారీగా పెరిగిందన్నారు ఎస్‌బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి . అలాగే యూపీఐ ద్వారా అందించే రుణాల విషయంలో బ్యాంకులు తమ కలెక్షన్ సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందన్నారు. ఒక్క స్టేట్ బ్యాంక్ ద్వారానే 15 కోట్ల జన్‌ధన్ జీరో బ్యాలెన్స్ అకౌంట్లు తెరిచినట్లు చెప్పారు. అందులో 99.5 శాతం అకౌంట్లలో నగదు నిల్వలు ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం సగటున రూ.4 వేల చొప్పున ఒక్క జన్‌ధన్ ఖాతాలో బ్యాలెన్స్ ఉందన్నారు. ఈ అకౌంట్ల ద్వారా రోజుకు 35 లక్షలకు పైగా ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఈ అకౌంట్లలో 56 శాతం మహిళలవే ఉన్నట్లు పేర్కొన్నారు. చాలా మంది జీరో బ్యాలెన్స్ అకౌంట్లతో మొదలై ఇప్పుడు కరెంట్ ఖాతాలు తెరిచే స్థాయికి చేరుకున్నట్లు శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. అంతగా బ్యాంకింగ్ వ్యవస్థలు ప్రజల నిత్య జీవితాల్లో భాగమైపోయాయన్నారు. త్వరలోనే తమ ఎస్‌బీఐ యోనో యాప్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని వివరించారు. ఇందు కోసం 12 ఫిన్‌టెక్ కంపెనీలతో కలిసి పని చేస్తున్నామని గుర్తు చేశారు. మొబైల్ బ్యాంకింగ్ మాత్రమే కాకుండా మరిన్ని సేవలను అతి త్వరాలోనే అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. యోనో యాప్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడం ఒకప్పుడు గంటకు పైగా సమయం పట్టేదని కానీ, ఇప్పుడు 15 నిమిషాల్లోనే పూర్తవుతున్నట్లు తెలిపారు. కేవైసీ రూల్స్ మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయం వెల్లడించారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో పాటుగా ఆర్‌బీఐ వంటి నియంత్రణ సంస్థలను స్టేట్ బ్యాంక్ సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు.

# టాటా గ్రూప్‌లో కొలిక్కి వచ్చిన కీలక వివాదం




ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్‌లో గత కొంతకాలంగా నెలకొన్న అంతర్గత విభేదాలు, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌తో ఉన్న వాటా వివాదం త్వరలోనే ఓ కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.గ్రూప్‌లో ప్రధాన వాటాదారు అయిన టాటా సన్స్‌లో పాలనాపరమైన అంశాలు, బోర్డు నియామకాల విషయంలో ట్రస్టీల మధ్య తీవ్ర విభేదాలు తలెత్తడంతో, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు జోక్యం చేసుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో జరిగిన కీలక సమావేశంలో ఈ వివాదాలపై చర్చలు జరిగాయి.ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు నేరుగా రంగంలోకి దిగడం టాటా గ్రూప్ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. టాటా సన్స్‌లో కీలక వాటా (సుమారు 18.37%) కలిగిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్, లిక్విడిటీని అన్‌లాక్ చేసుకోవడం కోసం కంపెనీని పబ్లిక్‌గా లిస్టింగ్ చేయాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తోంది. అయితే, టాటా ట్రస్ట్‌లు (66% వాటా) దీనిని వ్యతిరేకిస్తున్నా యి. ఈ ఆర్థిక, వ్యూహాత్మక వివాదంతో పాటు, దివంగత రతన్ టాటా మరణం తర్వాత టాటా ట్రస్ట్‌లు మరియు టాటా సన్స్‌లో డైరెక్టర్ల నియామకం, పాలనపై ట్రస్టీల మధ్య ఏర్పడిన రెండు వర్గాల అంతర్గత పోరు సంక్షోభాన్ని మరింత పెంచింది. ఈ నేపథ్యంలోనే, దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన టాటా గ్రూప్‌లో స్థిరత్వం దెబ్బతినకుండా ఉండేందుకు అమిత్ షా, నిర్మల సీతారామన్ చొరవ తీసుకున్నారు. ఇటీవల జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావేశంలో, రెండు వర్గాలు తమ విభేదాలను పక్కన పెట్టి, 'టాటా విధానం' (సంప్రదాయ సహకార నిర్ణయం)లో సామరస్యంగా పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రులు స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమస్యల వలన కంపెనీ కార్యకలాపాలు దెబ్బతినకుండా చూసుకోవాలని వారు ఉద్ఘాటించారు. కేంద్రం జోక్యం మరియు రాబోయే ముఖ్యమైన ట్రస్ట్‌ల బోర్డు సమావేశాల కారణంగా, టాటా-ఎస్‌పి వాటా సమస్యకు త్వరలో రాజీ కుదిరే అవకాశం ఉంది. ఎస్పీ గ్రూప్‌కు లిక్విడిటీని అందించడానికి టాటా గ్రూప్ లేదా టాటా ట్రస్ట్‌లు ఎస్పీ వాటాలో కొంత భాగాన్ని కొనుగోలు చేసే సెటిల్‌మెంట్ దిశగా అడుగులు పడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దశాబ్దాల తరబడి ఉన్న కార్పొరేట్ వివాదానికి తెరపడటమే కాకుండా, గ్రూప్ భవిష్యత్తు పాలనా ప్రమాణాలకు నూతన మార్గాన్ని కూడా నిర్దేశిస్తుంది.

# ఆసియా క్రికెట్ చరిత్రలోనే తొలి బౌలర్‌గా రషీద్ ఖాన్ రికార్డు




భారత క్రికెట్ అభిమానులకూ సుపరిచితుడు రషీద్ ఖాన్ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. అఫ్గానిస్థాన్‌కు చెందిన ఈ బౌలర్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు. ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత అది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. ఇంతకీ అదేంటంటే? తాజాగా బంగ్లాదేశ్‌తో అఫ్గానిస్థాన్ వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డేలో అఫ్గాన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీశాడు. దీంతో వన్డే ఫార్మాట్‌లో 200o వికెట్లు తీసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా నిలిచాడు. కేవలం 115 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అతడి తర్వాత మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ నమోదుచేయని ఓ ఘనతను రషీద్ సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20లు. ఈ ఫార్మాట్లలో 200o వికెట్లు, 150o వికెట్లు తీసిన ఏకైక బౌలర్ రషీద్ ఖాన్. ఇటు ఐపీఎల్‌లోనూ 150o వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.

**బంగ్లాపై అద్భుత విజయం..**

అబుదాబీ వేదికగా అఫ్గానిస్థాన్ – బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి వన్డే జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 48.5 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ (60), తౌహిద్ హృదోయ్ (56) హాఫ్ సెంచరీలు చేశారు. రషీద్ 3, అజ్మతుల్లా 3, ఘజన్‌ఫర్ 2, ఖరోటె 1 వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ (50), రహ్మత్ షా (50) అర్ధశతకాలతోపాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (40), హష్మతుల్లా షాహిది (33 లి) రాణించారు. దీంతో 47.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన అఫ్గాన్ 226 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో అఫ్గాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## అభిషేక్ గొప్ప ప్లేయరేమి కాదు..
## 3 బంతుల్లో ఔట్ చేస్తా! పాక్ బౌలర్ ఓవరాక్షన్

అంతర్జాతీయ టీ20ల్లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ వరల్డ్ నంబర్ 1 బ్యాటర్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అభిషేక్ ఇటీవలే ముగిసిన ఆసియాకప్‌లో దుమ్ములేపాడు. ఈ మెగా టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన అభిషేక్ ఇన్నింగ్స్‌లలో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ ఖండాంతర టోర్నీలో దాయాది పాకిస్తాన్‌కు అభిషేక్ చుక్కలు చూపించాడు. ఒక ఫైనల్లో తప్ప మిగితా లీగ్, సూపర్-8లలో పాక్ బౌలర్లను శర్మ ఉతికారేశాడు. సూపర్-4 మ్యాచ్‌లో అయితే అభిషేక్ బ్యాటింగ్ జోరుకు పాక్ స్పీడ్‌స్టార్ హ్యారిస్ రౌఫ్ తన సహనాన్ని కోల్పోయాడు. అభిషేక్‌తో వాగ్వాదానికి దిగాడు. రౌఫ్‌కు అభిషేక్ బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు. ఈ పంజాబ్ క్రికెటర్ పాక్‌పై మూడు మ్యాచ్‌లు ఆడి 110 పరుగులు చేశాడు. ఇక



ఇది ఇలా ఉండగా.. తాజాగా అభిషేక్ శర్మపై పాకిస్తాన్ పేసర్ ఇహ్సానుల్లా ఓ ఛాలెంజ్ విసిరాడు. అభిషేక్ తన బౌలింగ్‌ను ఎదుర్కొలేడని.. కేవలం మూడు బంతుల్లో ఔట్ చేయగలని అతడు చెప్పుకొచ్చాడు. ఇహ్సానుల్లా పాక్ తరపున కేవలం 4 టీ20ల్లో మాత్రమే ఆడాడు. అభిషేక్‌తో కలిసి అతడు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. "నేను భారత్‌తో ఆడితే అభిషేక్ నా బౌలింగ్‌ను ఎదుర్కోలేడు. అతడిని ఔట్ చేయడానికి నాకు కేవలం మూడు బంతులు చాలు అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇహ్సానుల్లా పేర్కొన్నాడు. ఈ పాక్ ఆటగాడికి ఇండియన్ ఫ్యాన్స్ కౌంటరిస్తున్నారు. ఆసియాకప్ మ్యాచ్‌లు చూడలేదా? అయితే మీ బౌలర్లను అభిషేక్ గురించి అడుగు అని పోస్ట్‌లు పెడుతున్నారు. అభిషేక్ తిరిగి భారత జట్టు తరపున ఈ నెలలో ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20 సిరీస్‌లో ఆడనున్నాడు.

# క్రీడా వాయిస్

## అతడిని ఎందుకు సెలక్ట్ చేస్తున్నారో అర్థం కాదు



ఆస్ట్రేలియా సిరీస్ నేపథ్యంలో టీమిండియా సెలక్టర్ల తీరుపై భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రెండేళ్ల క్రితం అద్భుతమైన డెలివరీ సంధించాడని.. అదే ప్రాతిపదికగా ఇప్పటికీ ఓ ఆటగాడికి జట్టులో స్థానం కల్పిస్తున్నారంటూ 'యువ పేసర్'ను టార్గెట్ చేశాడు.

**గిల్ సారథ్యంలో ..** వెస్టిండీస్ స్వదేశంలో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో అక్టోబరు 19- నవంబరు 8 వరకు మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటికే జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మపై వేటు వేసిన బీసీసీఐ.. అతడి స్థానంలో శుబ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించింది. ఇక ఆసీస్‌తో ఆడే వన్డే, టీ20 జట్లలో యువ పేసర్ హర్షిత్ రాణాకు చోటు దక్కడం గమనార్హం. ఈ నేపథ్యంలో అశ్విన్ ఘాటుగా స్పందించాడు.

**అతడిని ఎందుకు సెలక్ట్ చేస్తున్నారో అర్థం కాదు**

"అసలు అతడిని ఎందుకు సెలక్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. నాకైతే ఈ విషయం అంతుపట్టడం లేదు. రాణాను జట్టులో చేర్చడానికి గల కారణమేమిటో తెలుసుకునేందుకైనా సెలక్షన్ కమిటీ సమావేశంలో భాగమైతే బాగుండు అనిపిస్తోంది. ఆస్ట్రేలియాలో బ్యాట్‌తోనూ రాణించగల ఫాస్ట్‌బౌలర్ టీమిండియాకు అవసరం. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ చేయగలిగే బౌలర్‌ను వాళ్లు ఎంపిక చేయాలి. నాకైతే అతడి బ్యాటింగ్‌పై ఎలాంటి నమ్మకమూ లేదు. రెండేళ్ల క్రితం ఐపీఎల్ మ్యాచ్‌లో నితీశ్ కుమార్ రెడ్డిని అద్భుతమైన పేస్ డెలివరీతో అవుట్ చేసినందుకు.. నేటికీ ఆ ఒక్క కారణంతోనే వరుస అవకాశాలు ఇస్తున్నారు" అని అశ్విన్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు.

**గంభీర్‌కే చురకలు**


కాగా ఢిల్లీకి చెందిన హర్షిత్ రాణా ఐపీఎల్-2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ సమయంలో కేకేఆర్ మెంటార్‌గా ఉన్న గౌతం గంభీర్.. తర్వాత టీమిండియా హెడ్‌కోచ్ అయ్యాడు. ఈ క్రమంలో గంభీర్ ప్రియ శిష్యుడైన హర్షిత్ ఇప్పటికే మూడు ఫార్మాట్లలోనూ అరంగేట్రం చేయడమే కాదు.. వైఫల్యాలు ఎదురైనా జట్టులో వరుస అవకాశాలు దక్కించుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో అశూ పరోక్షంగా గంభీర్‌కు ఈ విధంగా చురకలు అంటించినట్లు తెలుస్తోంది.

# ఇండస్ట్రీకి వచ్చాక ప్రతీది నన్ను మార్చేసింది..
## 22 ఏళ్ల కెరీర్‌పై నయనతార నోట్




తన నటనతో లేడీ సూపర్‌స్టార్ అనే పేరును సొంతం చేసుకున్నారు నటి నయనతార భాషతో సంబంధం లేకుండా అగ్ర కథానాయకుల సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. ఆమె ఇండస్ట్రీకి వచ్చి నేటికి 22 ఏళ్లు పూర్తైంది. ఈసందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నారు. "మొదటిసారి కెమెరా ముందు నిల్చొని నేటికి 22 ఏళ్లు అయింది. సినిమాలే నా ప్రపంచంగా మారతాయని అప్పుడు తెలియదు. అది తెలియకుండానే సినీ రంగ ప్రవేశం చేశాను. పరిశ్రమకు వచ్చిన తర్వాత ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్, ప్రతి నిశ్శబ్దం నన్ను మార్చేశాయి. నాకు ధైర్యాన్నిచ్చాయి. నన్ను నన్నుగా మలిచాయి. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన ప్రతిఒక్కరికి ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని నయనతార తన నోట్‌లో రాసుకొచ్చారు. 2003లో మలయాళ చిత్రం 'మనస్సినక్కరే' అనే చిత్రంతో నయనతార ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. 'చంద్రముఖి'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరుస అవకాశాలతో మెప్పిస్తున్నారు. 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం నయనతార చేతిలో 8 ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వాటిలో చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' కూడా ఒకటి. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది.

# నిహారిక అదిరిపోయే స్కెచ్...



మెగా డాటర్ నిహారిక కొణిదెల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మెగా కుటుంబం నుంచి వచ్చి, ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు నిహారిక.హీరోయిన్ గా ఒకప్పుడు రాణించిన ఈ బ్యూటీ, ఆ తర్వాత జడ్జిగా, ఇప్పుడు నిర్మాతగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం కమిటీ కుర్రాళ్ళు అనే సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు నిహారిక కొణిదెల. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. సందీప్ సరోజ్, యశ్వంత్, ఈశ్వర్ తదితరులు ఈ సినిమాలో ప్రత్యేక పాత్రలో మెరిశారు. కోనసీమలోని ఓ గ్రామంలో యువకుల చుట్టూ తిరిగే కథాంశాన్ని చాలా గ్రాండ్ గా వంశీ తెరకెక్కించారు. 2024 ఆగస్టు 9న రిలీజ్ అయిన ఈ సినిమా మంచి సక్సెస్ అందుకుంది. దాదాపు 9 కోట్లతో ఈ సినిమా తీస్తే, 25 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చాయి. అయితే యదు వంశీ, నిహారిక కొణిదెల కాంబినేషన్ లో మరో సినిమా సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం అందుతుంది. ఈ మేరకు కథ కూడా నిహారికకు చెప్పారట. 2026 సమయానికి ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లే ఛాన్స్ ఉందట. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై సినిమా రానుంది. త్వరలోనే ఈ సినిమా పూర్తి వివరాలు బయటకు రానున్నాయని సమాచారం.

# పూజా రెమ్యూనరేషన్ తెలిస్తే బిత్తరపోవాల్సిందే?



టాలీవుడ్ ఇండస్ట్రీలో పూజా హెగ్డేకు ఉన్న క్రేజ్ అంతా కాదు. అప్పట్లో ఈ పొడుగు కాళ్ళ సుందరి స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమెకు పెద్దగా అవకాశాలు రావడం లేదు. ఆచార్య సినిమా తర్వాత పూజా హెగ్డేకు ఛాన్సులు రాలేదు. గుంటూరు కారం సినిమాలో అవకాశం వచ్చినా మధ్యలో తీసేశారని ప్రచారం ఇప్పటికీ జరుగుతోంది. దీంతో అప్పటినుంచి తెలుగులో ఒక్క సినిమా అవకాశం దక్కించుకోలేదు పూజా హెగ్డే. ఇలాంటి నేపథ్యంలో ఇటీవల రజనీకాంత్ నటించిన కూలీ సినిమాలో ఐటమ్ సాంగ్ చేసింది ఈ బ్యూటీ.ఇక ఇప్పుడు దుల్కర్ సల్మాన్ సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసింది పూజా హెగ్డే. వరుస హిట్లతో దూసుకు వెళ్తున్న దుల్కర్ సల్మాన్ సినిమాలో అవకాశం దక్కడమే గమనార్హం. అలాంటిది వరుస ఫెయిల్యూర్స్ ఎదుర్కొంటున్న పూజా హెగ్డే ఇందులో సెలెక్ట్ కావడం వింతే అని అంటున్నారు విశ్లేషకులు. ఈ మూవీ ఎస్ ఎల్వీ సినిమాస్ పతాకంపైన సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ మూవీకి రవి నేలకుడిటి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో శరా వేగంగా కొనసాగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ బయటకు వచ్చింది. రాక రాక అవకాశం వచ్చిన ఈ సినిమాలో పూజా హెగ్డే భారీగా రెమ్యూనరేషన్ డిమాండ్ చేసిందట. ఏకంగా ఈ సినిమా కోసం మూడు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటుందట. అంతకుముందు మూడు కోట్ల కంటే తక్కువగానే తీసుకున్న పూజా, ఇప్పుడు 3 కోట్లు వసూలు చేయడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే కూలీ సినిమాలో ఐటెం సాంగ్ దెబ్బకు ఆమె బ్రాండ్ పెరిగిందని కొంతమంది అంటున్నారు.






# వ్యక్తిగత జీవితంలోకి కెమెరా రాకూడదు




సెలబ్రిటీల వృత్తిపరమైన విషయాల కంటే వ్యక్తిగత విషయాలపైనే చాలా మందికి ఆసక్తి ఉంటుంది. అలాంటిది సినీ హీరోయిన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. వాళ్లు ఏం చేసినా వార్తే అవుతోంది. వారి వ్యక్తిగత జీవితాల గురించి రకరకాల వార్తలు వెలువడుతుంటాయి. ఇదే మంచిది కాదంటున్నారు నటి రష్మికా మందన్నా. ఈ భామ క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. నేషనల్ క్రష్‌గా వెలుగొందుతున్న రస్మికా మందన్నా ప్రస్తుతం బాలీవుడ్‌ను దున్నేస్తున్నారనే చెప్పాలి.ఇక తెలుగు,తమిళం భాషల్లోనూ నటిస్తూ పాన్ ఇండియా కథానాయకిగా రాణిస్తున్న ఈ బ్యూటీ టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన్ని పెళ్లి చేసుకోనున్నట్లు ఆ మద్య చెప్పకనే చెప్పారు. కాగా ఇటీవల విజయ్‌దేవరకొండ, ర?ష్మిక మందన్నాల వివాహ నిశ్చితార్థం చాలా నిడారంబరంగా జరిగినట్లు వార్తలు బలంగానే వెలువడ్డాయి. అయితే ఈ విషయాన్ని ఈ ఇద్దరిలో ఎవరూ బహిరంగంగా వెల్లడించలేదు. ఇలాంటి సరిస్థితుల్లో నటి రష్మిక మందన్నా ఇటవల ఒక భేటీలో పేర్కొంటూ లోపల ఏం జరుగుతోందన్నది ప్రపంచానికి తెలియదన్నారు. అదేవిధంగా మన వ్యక్తిగత జీవితాల్లోకి కెమెరా రాకూడదని అన్నారు.తాము వ్యక్తిగత విషయాలను ఆన్‌లైన్ వంటి సామాజిక మాధ్యమాల్లో వెల్లడించే వాళ్లం కాదన్నారు. అదే విధంగా ప్రజలు తమ వ్యక్తిగత జీవితాల గురించి ఏం అనుకుంటున్నారు అన్నది ముఖ్యం కాదనీ, తమ వృత్తిపరమైన జీవితాల గురించే ముఖ్యం అని పేర్కొన్నారు. రష్మిక మందన్నాకు వివాదాలు కొత్తేమీ కాదు. ఈమెను కన్నడ చిత్ర పరిశ్రమ బ్యాన్ చేసిందనే ప్రచారం వాడివేడిగా సాగింది. అయితే ఇప్పటి వరకూ తాను బ్యాన్ చేయబడలేదని రష్మిక మందన్నా స్పష్టం చేశారు. అదే విధంగా ఇంతకు ముందే కన్నడ నటుడు రక్షిత్ శెట్టితో నటి రష్మిక మందన్నా ప్రేమ వివాహ నిశ్చితార్థం వరకూ వెళ్లి ఆ తరువాత విడిపోయారు. ఆపై రష్మిక మందన్నా కన్నడ చిత్రాల్లో నటించలేదు. కాంతార చిత్రం విడుదలయిన సమయంలోనూ రష్మిక మందన్నా వివాదాలకు గురయ్యారు. ఆ చిత్రాన్ని తాను ఇంకా చూడలేదని పేర్కొనడంతో పెద్ద రచ్చే జరిగింది. అలాంటిది ఇటీవల కాంతారకు ప్రీక్వెల్‌గా రూపొందిన కాంతార ఛాప్టర్ 1 చిత్రాన్ని చూసిన తరువాత ఆ చిత్ర బృందానికి మెసేజ్ పెట్టినట్లు, వాళ్లు అందుకు థ్యాంక్స్ చెప్పినట్లు నటి రష్మికా మందన్నా పేర్కొన్నారు. మొత్తం మీద ఈ అమ్మడు ఏదో ఒక విషయంతో నిత్యం వార్తల్లో ఉంటున్నారు.



# పూణేలో 'పెద్ది' సాంగ్ చిత్రీకరణ

రామ్ చరణ్ నటిస్తున్న యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఈ సినిమా చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానరపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. నేటి(గురువారం) నుంచి పూణేలో ప్రారంభమయ్యే నెక్ట్ షెడ్యూల్ కోసం టీం సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్ పై అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. దీని కోసం ఏఆర్ రెహమాన్ అదిరిపోయే సాంగ్‌ని కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌కి జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. చిత్రీకరణతోపాటు పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ ప్యాషన్‌తో పని చేస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా పాన్-ఇండియా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన, సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com